THE ANDHRA PATRIKA, MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

# ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M, 1118 సంపుటం 38. సంచిక 80 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 21-6-1951 వెల 1 అణా.

# తూర్పు పంజాబ్‌లో పార్లమెంటరీ ప్రభుత్వానికి స్వస్తి

## "సత్వరచర్యలు తీసుకొని బీహార్‌ను క్షామ ప్రమాదంనుండి రక్షించాము"

### ప్రభుత్వంపై విమర్శలకు పండిట్ నెహ్రూ సమాధానం: క్షామపీడిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి పర్యటన

పాట్నా, జూన్ 19. ఒక సమయంలో బ్రహ్మాండమైన క్షామంగా పరివర్తనం చెందుతుందేమోనని భయపడడానికి కారణం లభ్యమైన బీహారు ఆహారపరిస్థితి ఇప్పుడు అదుపులోకి వచ్చిందని నేడిచ్చట జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ భారత ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించారు.

పరిస్థితి ఆ కొంత వరకు బాగుపడిందిగదా అని కేంద్రప్రభుత్వం గాని, రాష్ట్రప్రభుత్వంగాని ఉదాసీనవైఖరి వహించేందుకు వీలు లేదని, ప్రభుత్వం అప్రమత్తతతో వుండకపోయినట్లయితే, తిరిగి దారుణ పరిస్థితులు తలఎత్తగలవని భారతప్రధాని హెచ్చరించారు.

ఈ బహిరంగసభ గాంధీమైదానంలో జరిగింది. దాదాపు రెండులక్షలకుపైగా ప్రజలు నెహ్రూను చూచి పులకించిపోయారు. ఈ ఆవరణలో నెహ్రూ ప్రజాపార్టీ నిర్మాణాన్ని మూర్తీ ప్రస్తావిస్తూ ప్రభుత్వ ప్రతిపక్షాలు ఏర్పడటం తనకు అభిమతమేనని, అయితే, తమ పురోగతి ప్రభుత్వాన్ని విమర్శించడమే తమ్మునిగా పెట్టుకోక, ఆచరణయోగ్యమైన కార్యక్రమాలతో ముందుకువస్తే తాను ఇంకా సంతోషించగలనని అన్నారు.

"కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇది చేయలేదని, అది చేసిందని ఏవో తీవ్రమైన విమర్శలు బయలు దేరినట్లు వింటున్నాను. ఒక వేళ ప్రభుత్వం ఏమన్నా తప్పులు చేస్తే ప్రధానిగా అందుకు నేను బాధ్యత వహించడానికి సిద్ధంగా వున్నాను" అని నెహ్రూ ఉద్ఘాటించారు.

దేశంలో ఇప్పుడు అవాంతరమైన పరిస్థితులు ఏర్పడివున్నాయని, నెహ్రూ విస్పష్టం చేస్తూ అవి పర్దుబాటు అయ్యేందుకు వీలులేకుండా అవరోధంగా నిలబడిన వారిని తాను గణించబోవడం లేదని ఆయన హెచ్చరించారు. దర్భాంగాలో ఇట్టి ఉదంతం ఒకటి జరిగింది. అక్కడ ప్రజల అభ్యుదయం కోసం పనులు తలపెట్టగా అందువల్ల తమకు నష్టం కల్గుతుందని కొందరు అర్థం పడ్డారు. ఇటువంటి జాగుప్సాకరమైన సంగతులను, అందుకు వారి తీసిన వ్యక్తులను తాను సహించేది లేదని, ఫలితాలు ఎట్లా దాపాందినా, అట్టివారిని తాను నొక్కివేయడానికి సిద్ధంగా వున్నానని నెహ్రూ ప్రకటించినప్పుడు ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ఆహార సమస్యను సమగ్రంగా, సంపూర్ణంగా పరిష్కరించ వలసిన అవసరాన్ని మూర్తీ గూడా నెహ్రూ ఈసభలో ప్రసంగించారు. విదేశాల నుంచి తెప్పించిన ధాన్యాలతో ఈ సమస్య పరిష్కారం కాదు. పోతే ఈ సమస్యను పరిష్కరించడానికి మూడు మార్గాలు వున్నాయి (ఒకటి) ఉత్పత్తిని అధికం చేయ్యాలి. (రెండు) జనాభా పెరుగుదలను అరికట్టాలి. (మూడు) ఉత్పత్తిని అధికం చేస్తూ, జనాభా పెరుగుదలను అరికట్టగల మార్గాలను అనుసరించాలి. అని ఆయన అన్నారు.

వీటిని గనుక సాధించ లేకపోతే దేశం అభివృద్ధిలోకి రాదు. ప్రభుత్వం ఒక్కటే ఇట్టి బ్రహ్మాండమైన సమస్యను పరిష్కరించ లేదు గనుక, ప్రజల సహకారం గూడా, ఇందుకు ఎంతో అవసరం అని నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

### ప్రాంతాలలో పర్యటన

'ఇవ్వా' ఉదయం ప్రధాని పండిట్ నెహ్రూ ఘట్మాండూ నుంచి దర్భాంగా వచ్చారు. దర్భంగాలోను, ఇంకా ఇతర జిల్లాలలోను బీహారులో ఆహార పరిస్థితి ఎట్లా వుందో చూచి పోవడానికి వచ్చారు. విమానాశ్రయం వద్ద ఆయనకు బీహారు ప్రధాని శ్రీ కృష్ణసిన్హా ఆహారమంత్రి అనుగ్రహనారాయణ సింహ్వా. దర్భాంగా మహారాజా స్వాగతం ఇచ్చారు. ప్రజలు గూడా తండోపతండాలుగా వచ్చి నెహ్రూకు ఇచ్చిన స్వాగతంలో పాల్గొన్నారు. వెంటనే నెహ్రూ స్పెషల్ ట్రయిన్‌లో జయనగర్‌కు బయలు దేరారు. ఇది దర్భాంగాకు 50 మైళ్ల దూరంలో వుంది. జయనగర్ నుంచి నెహ్రూ ఒక జీప్ కారులో పరిసరాల్లో వున్న గ్రామాలన్నింటిని చూచి వచ్చారు. దూలియా

(2-వ పేజీ చూడుడు)

## కమ్యూనిస్టు రాజ్యాలపై అమెరికా ఆర్థిక ఆంక్ష

### ప్రతినిధుల సభాధ్యక్షుడు రేబర్న్ విమర్శ

వాషింగ్టన్, జూన్ 19 కమ్యూనిస్టు రాజ్యాలతో వాణిజ్యంజరిపే దేశాలకు ఆర్థిక సహాయం నిలుపుచేయాలని విధిస్తూ అమెరికా కాంగ్రెసు ఇటీవల ఒక చట్టం చేసినది. "ప్రస్తుత పరిస్థితిలో ఆ చట్టాన్ని సవరణ చేయడానికి కాంగ్రెసు అంగీకరించ"దని ప్రతినిధుల సభాధ్యక్షుడు శామ్ రేబర్న్ నిన్న ప్రకటించారు.

"ఆ చట్టం ఫలితంగా సంభవించే పరిణామాలను కాంగ్రెసు గుర్తించినట్లు నాకు తోచదు" అని కూడా ఆయన చెప్పారు.

అమెరికా కాంగ్రెసు పై చట్టాన్ని జూన్ 2వ తేదిని చేసినది. దానిపై సంతకం చేసే సమయంలో అధ్యక్షుడు ట్రూమన్ దానిని తీవ్రంగా విమర్శించారు. దానిని మరి 90 రోజులవరకు అమలుపరచకూడదంటూ జాతీయ భద్రతామండలి ఉత్తరువులు జారీ చేసినది.

ఆర్థిక చట్టానికి అనుబంధంగా కాంగ్రెసు దానిని ఆమోదించినది. దానిని అమలుపరచినట్లయితే ప్రస్తుతం అమలులోఉన్న ఆర్థిక సహకారసంస్థ కార్యక్రమం సంపూర్ణంగా నిలచిపోతుందని ప్రభుత్వం వాదించినది.

## చైనాపై సమితి ఆంక్షలు

సమితి కేంద్రకార్యాలయం, జూన్ 19: యుద్ధానికి పనికివచ్చే సరకులు కమ్యూనిస్టు చైనా, ఉత్తర కొరియాలకు ఎగుమతి చేయకూడదని ఆంక్షలు విధించినట్లు సమితికి తెలియపరచిన ఎనిమిది దేశాలలో ఇండొనీసియా ఒకటి.

ఈ సందర్భంలో సమితి విధించిన ఆంక్షపాటించడానికి నిశ్చయించినట్లు తెలియపరిచిన దేశాలలో కెనడా, నెదర్లాండ్సు, జాతీయవాద చైనా, ఇటలీ, బెల్జియమ్, బ్రెజిల్, అమెరికాలు ఉన్నవి.

## రాష్ట్ర పరిపాలనాధికారాన్ని స్వీకరిస్తూ రిపబ్లిక్ అధ్యక్షుని ఫర్మాన

### ప్రభుత్వాధికారాన్ని తిరిగి గవర్నరుకు దత్తం: అధ్యక్షుని ప్రతినిధిగా వ్యవహరించుటకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 20: పంజాబు ప్రభుత్వాధికారాలను, పంజాబు గవర్నరు అధికారాలను అన్నిటినీ స్వీకరించే ఒక ప్రొక్లమేషన్ను రిపబ్లిక్ అధ్యక్షులగు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు నేడు జారీచేశారు.

ఈ ప్రొక్లమేషనుతోబాటు జారీయైన ఒక ఉత్తరువులో ఈఅధికారాలన్నిటిని అధ్యక్షుడు పంజాబు రాష్ట్రగవర్నరుపరం చేశారు.

## అమెరికాలో కొత్త నిర్బంధ సైనిక శిక్షణ చట్టం

### సెలక్టివ్ సర్వీస్ పద్ధతి కాలపరిమితి పొడిగింపు

వాషింగ్టన్, జూన్ 19 కొత్త నిర్బంధ సైనిక శిక్షణ చట్టంపై అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఈరోజున సంతకం చేశారు. ఈ చట్టం రీత్యా సెలక్టివ్ సర్వీస్ పద్ధతి కాలపరిమితి 4 సం॥ వరకు పొడిగించబడినది.

అంతేకాక ఈచట్టాన్ను సవరించి దేశంలో ప్రతి ఒక్కరు సైనికశిక్షణ పొందడానికి అవకాశం కల్పించడం జరిగినది.

నిర్బంధ సైనిక శిక్షణ విధానం 1955 జూన్ 1వ తేదీ వరకు అమలులో వుంటుంది. 18½ సంవత్సరాల వయస్సు కలిగిన వారు కూడా సైనిక శిక్షణ పొందవచ్చును.

జూలై 9వ తేదీలో అంతమయ్యే ఇప్పటి సైనిక శిక్షణ చట్టాన్ను అనుసరించి శిక్షణకాల పరిమితి 21 మాసాలు. ఈకొత్త చట్టం రీత్యా శిక్షణ కాలపరిమితి కూడా 24 మాసాలకు పొడిగించబడినది.

## చైనా, హాంకాంగులకు బ్రిటన్ ఎగుమతులు

### లైసెన్స్ కంట్రోలు విధింపు

లండన్, జూన్ 19: బ్రిటన్‌నుండి చైనా హాంకాంగులకు సరఫరాఅయ్యే సరకులన్నిటిపై ఎగుమతి లైసెన్సు కంట్రోలు విధించడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు వాణిజ్య శాఖామంత్రి సర్ హార్ట్లే షాక్రాస్ నేడు ప్రకటించారు.

ఈ నిర్ణయాన్ని అమలుపరుస్తూ ఈరోజున ఉత్తరువులుకూడా జారీ చేయడమైనది.

## రాష్ట్ర పరిపాలనాధికార స్వీకరణ

సిమ్లా, జూన్ 20 తూర్పు పంజాబ్ గవర్నరు శ్రీ చందూలాల్ త్రివేది ఈ రోజున ఇండియా అధ్యక్షుని తరఫున రాష్ట్రపరిపాలనాధికారం స్వీకరించారు.

## ఇండియాకు ఆహార ధాన్యాల రవాణా

### వాణిజ్య నౌకలకుగాను 2 కోట్ల డాలర్లు మంజూరు

వాషింగ్టన్, జూన్ 20: ఇండియాకు ఆహారధాన్యాలు సత్వరమే రవాణా చేసే నిమిత్తం అధ్యక్షుడు ట్రూమన్ నిన్న మరొక చర్య జరిపారు. లోగడ సర్వీసులుండి ఉపసంహరించబడిన వాణిజ్య నౌకలలో కొన్నిటిని తిరిగి సర్వీసులో ప్రవేశపెట్టడానికి గాను పునర్నిర్మాణ ఆర్థిక సంస్థ వాణిజ్య శాఖకు 2 కోట్ల డాలర్లు బుణం ఇవ్వడానికి ఆయన అనుమతించారు.

ఆహారధాన్యాల రవాణాకు సరసమైన షరతులపై ప్రత్యేక వాణిజ్య నౌకా సంస్థలకు చెందిన నౌకలేవీ లభ్యం కాలేదని ఆయన అధికారరీత్యా నిర్ణయించారు.

## భారతదేశానికి అంతర్జాతీయ బ్యాంకు బుణం

వాషింగటను, జూన్ 19. తీసివేసినపైర్వేలైనులను తిరిగి వేయుటకొరకును విద్యుచ్ఛక్తి ఉత్పత్తి స్కీములకొరకును, వ్యవసాయార్థమైన యంత్రాలను కొనుట కొరకును సంబంధించిన ప్రాజెక్టుల నిమిత్తము భారతదేశానికి యింతవరకు 7 కోట్ల 85 లక్షల డాలర్ల మొత్తమును అంతర్జాతీయ బ్యాంకు యిచ్చినది. వాషింగటను నగరంలో తయారుచేయబడిన జాబితాలవల్ల యీ విషయం తెలియుచున్నది.

## నూనె సమస్యపై టెహ్రాన్ సంప్రతింపుల వైఫల్యం

### సైప్రస్‌లోని పారషూట్ దళాలకు బ్రిటిష్ ప్రభుత్వ హెచ్చరిక

టెహరాన్, జూన్ 19: ఆంగ్లో-ఇరానియన్ కంపెనీతో ఇక్కడ జరుపుతున్న సంప్రతింపులను నేటి రాత్రి పర్షియా ప్రభుత్వం నిలిపివేసినది. నూనె అమ్మకపు సొమ్మును చెల్లించాలన్న తమ షరతును ఆ కంపెనీ ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేనందువల్ల సంప్రదింపులను నిలిపివేసినట్లు పర్షియన్లు వెల్లడించారు.

మార్చి 20వ తేదీనుంచి (అనాటి పర్షియా పార్లమెంటు నూనె జాతీయకరణ శాసనాన్ని ఆమోదించినది) నూనె అమ్మకాల సొమ్ములో ఖర్చులుపోను ముప్పాతికవంతు తనకు చెల్లించి, మిగిలినదానిని కంపెనికి పరిహారం ఇచ్చేనిమిత్తం ప్రత్యేకించవలెనని పర్షియా ప్రభుత్వం కోరినది. ఈ కోరిక ఎంతమాత్రమూ సబబుయినది కాదని తోసివేస్తూ కంపెనీ నేడు సమాధానమిచ్చినది.

ప్రస్తుతానికి వెంటనే కొంతమొత్తాన్ను ఇచ్చి, జూలైనుంచి ఒప్పందం కుదిరేవరకూ ప్రతినెలా 30 లక్షల పౌన్లను చెల్లిస్తూ ఉండగలనని కంపెనీ తెలియజేసినది. అయితే, సంప్రదింపులు జరుగుతున్నప్పుడు కంపెనీపనికి పర్షియన్లు ఆటంకం కలిగించకుండా ఉంటేనే, తానీసొమ్ము చెల్లించగలనని ఆంగ్లో ఇరానియన్ కంపెనీ స్పష్టపరచినది. ఈ ప్రతిపాదనకు పర్షియన్ ప్రతినిధులు నిరాకరించి, తమ షరతునూ, నూనె జాతీయకరణ శాసనాన్ని, కంపెనీ అంగీకరించేవరకూ సంప్రదింపులను జరపటానికి నిరాకరించారు.

ఇరువైపులవారూ పర్షియా ప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరిస్తున్న ఆర్థికమంత్రి అలీవరస్తే 'అవారోగ్యా' కారణాలవల్ల నేడు రాజీనామా పెట్టారు. ఈయన స్థానంలో నూనెకమిషన్ అధ్యక్షుడు సయ్యద్ అలీపాయెగాం నేటిరాత్రి జరిగిన కడపటి సంప్రదింపుల్లో వ్యవహరించారు.

ఈసమావేశం గంటకు పైగా జరిగినది. ఇందులో పర్షియా నూనె జాతీయకరణ శాసనం పనకటి ఒప్పందాలకు విరుద్ధంగా ఉన్నందువల్ల దానిని తాము అంగీకరించటం లేదని కంపెనీ ఉపాధ్యక్షుడు జాక్సన్ స్పష్టంచేశారు. తమదేశపు నూనె పరిశ్రమను జాతీయం చేసే హక్కు తమకున్నదని పర్షియన్ ప్రతినిధులు వాదించారు. ఈవివాదంతో సంప్రదింపులు భగ్నమయినవి.

(పర్షియా నూనె పరిశ్రమను జాతీయం చేయవచ్చునన్న మాత్రానికి తాము అంగీకరిస్తున్నామని లోగడ బ్రిటిష్ ప్రతినిధులు సూచించారు.)

లండన్‌నుంచి ఉత్తరువులు వచ్చేవరకూ వేచి ఉండి ఆతరవాత తాము తిరిగి వెళ్ళి అంశాన్ని నిర్ణయిస్తామని బ్రిటిష్ ప్రతినిధి వర్గనాయకుడు జాక్సన్ నేటిరాత్రి సమావేశానంతరం విలేఖరులకు తెలియ జేశారు.

### ప్రధాని మొసాదిక్ హెచ్చరిక

సంప్రదింపులు భగ్నమయిన వెంటనే పర్షియన్ ప్రతినిధులు తమప్రధాని మొసాదిక్‌ను, కలుసుకుని విషయాన్ని వివరించారు. ప్రభుత్వ నూనె కమిషన్ రేపు జరిగే సమావేశానికి ఆయన అధ్యక్షత వహించవలసి ఉన్నది. ఆ సమావేశానంతరం పర్షియా ఇకముందు ఏమిచేసేదీ వివరిస్తూ ఒక ప్రకటన జరుగుతుందనీ, ప్రస్తుతం అబదాన్‌లో ఉన్న నూనె నిర్వహణ బోర్డుకు కొత్త ఉత్తరువులివ్వబడుతుందనీ తెలుస్తున్నది. తన విశ్వాసంతప్పిన కొత్త కమిటీకి విశ్వాసాన్ని ప్రకటించవలెనని ప్రధాని మొసాదిక్ కోరవచ్చునని కూడా తెలుస్తున్నది.

సంప్రదింపులు భగ్నం కావటానికి కొన్ని గంటలముందు, ప్రధాని మొసాదిక్ ఒక ప్రకటన చేస్తూ, నూనె కంపెనీ తమ షరతులను అంగీకరించకపోతే, కంపెనీ కర్మాగారాలన్నిటినీ పర్షియా తనపరచుకోగలదని హెచ్చరించారు.

ప్రధాని మొసాదిక్ ఈ ప్రకటన చేయటానికి ముందు అమెరికను రాయబారి గ్రేడీ ఆయన్ను కలుసుకున్నారు. బ్రిటిష్ ప్రతినిధులు సహకారమయిన సమాధానం ఇస్తే దానికి అంగీకరించవలసినదని గ్రేడీ సూచించారు.

### షాతో బ్రిటిష్ రాయబారి సమావేశం

కడపటి సంప్రదింపులకు ముందు బ్రిటిష్ రాయబారి సెపర్డ్ పర్షియారాజు మహమ్మద్ షాను కలుసుకుని బ్రిటిష్ జవాబును తెలియజేశారు.

## బ్రిటిష్ పెరాషూట్ దళాలకు హెచ్చరిక

నికోషియా (సైప్రస్), జూన్ 19: ఇక్కడికి దగ్గర్లో విడిసివున్న 16వ బ్రిటిష్ పెరాషూట్ దళం నేటి రాత్రి తమ శిబిరాల్లో వున్నప్పుడైతే ఉన్నారు. పర్షియా పరిస్థితి క్లిష్టంగా పరిణమించినందువల్ల వీరం దరూ సన్నాహపరచబడినట్లు అభిజ్ఞవర్గాలు తెలియజేస్తున్నారు.

సైప్రస్ దీవిదగ్గర విమానరవాణాకానీ, నౌకా రవాణాకానీ జాగ్రత్తలు తీసుకోలేదనే, రోజున్నన ప్రయాణపు దూరములో ఉన్న మూర్తాదీవిలో రెండు విమాన వాహక నౌకలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ దళానికి రెండవ ఫిరంగి పదాతికులు కూడా నిన్న నేటిచ్చి దళంలో కలుస్తున్నారు. దీనిలో సైనికుల సంఖ్య ఇప్పుడు 3500 ఉన్నది.

### బ్రిటిష్ విదేశాంగమంత్రి విమర్శ

లండన్, జూన్ 19: పర్షియన్లు అడుగడుక్కీ తుది హెచ్చరికలనూ, షరతులనూ విధిస్తూ ఉంటే, నూనె తగాదాపై పక్షం సంప్రదింపులు జరపటమే అసాధ్యమని బ్రిటిష్ విదేశాంగమంత్రి మారిజన్ నేడు కామన్స్‌లో ప్రకటించారు.

బ్రిటిషు జవాబు తృప్తికరంగా లేకపోతే 20వ తేదీన కంపెనీ కర్మాగారాలన్నిటినీ పర్షియా తనపరచుకోగలదని, పర్షియా మంత్రి నూనె బోర్డు సభ్యుడు హుసేన్ మక్కీ చేసిన ప్రకటనకు వ్యాఖ్యానిస్తూ ఈయన ఈ విమర్శ చేశారు.

### ప్రతిష్టంభన ఖాయమేనా?

టెహరాన్, జూన్ 20: నూనె సంప్రదింపులలో ఏర్పడిన ప్రతిష్టంభన ఖాయమైనదేనని చెప్పవచ్చునని, పర్షియా చూస్తున్న కొలదీ వైఖరి దీనికి కారణమనీ ఆంగ్లో ఇరానియన్ కంపెనీ డైరెక్టర్లలో ఒకరు సంప్రదింపుల ప్రతినిధివర్గ సభ్యుడూ అయిన ఎడ్వర్డ్ ఎల్కింగ్టన్ నేడిక్కడ ప్రకటించారు.

పర్షియన్ ప్రతినిధివర్గ సభ్యుడు కాశాం హామేద్ ఒక ప్రకటనచేస్తూ, "బ్రిటిష్ ప్రతి

(2 వ పేజీ చూడుడు)

## "నేపాల్, భారతదేశాలు సన్నిహిత సంబంధాలుకలిగిఉండకతప్పదు"

### రాజకీయరంగంలో నేపాల్ అభివృద్ధిని ప్రశంసిస్తూ ప్రజలకు భారత ప్రధానమంత్రి సందేశం

ఖట్మాండూ, జూన్ 19: నేపాలులో మూడురోజులు పర్యటించి, నిన్న అక్కడినుంచి భారతదేశానికి తిరిగివచ్చేముందు, ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఖట్మాండూ రేడియోలో ప్రసంగిస్తూ, "ఏకమత్యమూ నిర్మాణాత్మకమైన పుష్టికృషి అనే పునాదులమీద నేపాలు స్వాతంత్ర్య సౌధం దృఢంగా నిర్మించబడగలదని ఆశిస్తున్నాను."

"హిమగిరికన్యా, భారతదేశ సహోదరి, నేపాల్‌కు నా ప్రజల తరపున, నా తరపున అభివందనలు అందజేయటానికి వచ్చాను. నేపాలును చూడాలనే నా చిరకాల వాంఛితం ఇన్నాళ్లకు ఇవాళ ఈజేరింది ఈ మూడు రోజుల్లోను నేపాలుప్రజలు చూపిన ఆదరమూ అనురాగమూ నన్ను నిజంగా ఉక్కిరి బిక్కిరి చేశాయి. నేను వారికి పరదేశిని కానని, తమ మిత్రులలోను ఆత్మీయులలోను ఒకణ్ణిగా వారు నన్ను పరిగణిస్తున్నారనీ వారి ఈ ఆదరానురాగాలే నాకు ఋజువు చేశాయి నేపాలు మహారాజుకు నేపాలు మంత్రివర్గానికీ కూడా నా కృతజ్ఞత నివేదించుకోగోరుతున్నాను. నేపాలు ప్రజలవలె నేనుకూడా పర్వతాల్లోనే పుట్టి పెరిగాను. ఈపర్వతసానువులూ, ఈ సానువులమీదుగా వచ్చే ఈ గాలీ నా రక్తంలోని అణువు అణువును అజ్ఞాతంగా ఉత్తేజపరుస్తున్నాయి.

నా మాతృదేశమైన భరతఖండం, ఒకవంక హిమవత్పర్వతాలచే, మరొకవంక సముద్రంచే పర్యవేష్టించబడి, చిరంతనమైన వాటి గాంభీర్య అచంచలత్వ గుణాలను తానుకూడా సంక్రమింప చేసుకున్నది. హిమాలయాలు భారతదేశానికీ, నేపాలుకూ సంరక్షకులు హిమాద్రాధిపతియైన ఆ ఉత్తుంగ గిరిశృంగాలు శత్రువులకు హెచ్చరికగా తర్జని నిర్దేశిస్తున్నట్లుంటాయి; మిత్రులను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లనిపిస్తాయి. అనాదినుంచీ హిమవత్పర్వతాల సంరక్షణాత్రింద వున్న ఇండియా నేపాలులు పరస్పరం సన్నిహిత సంబంధం కలవై వుండటం అనివార్యం ఏ దేశంతోను అవసరంగా విరోధం తెచ్చుకోవటం అటు ఇండియాకు, ఇటు నేపాలుకూ కూడ ఇష్టంకాదు. కాని మన మన స్వాతంత్రాలను ఎవరైనా అపహరింపచూస్తే మాత్రం ప్రాణపదంగా ప్రతిఘటించడానికి వుభయులమూ కృతనిశ్చయులమై వున్నాము. గడచిన కొలది నెలలుగా నేపాలులో అపూర్వమైన పరిణామాలు సంభవించాయి సమష్టిశ్రేయస్సుకోసం స్వార్థాన్ని పరిత్యజించి దేశంలోని వివిధవర్గాలు పరస్పరసహకారంతో కృషిచేయ వారంభించాయి. ఈ పరిణామాన్ని సాధించటంలో ప్రముఖపాత్ర వహించిన నేపాలుమహారాజుకు తిరిగిరులకు నా అభినందనలు. ఉత్తరోత్తరా యీ పరస్పర సహకారమూ, ఏకమత్యమూ యింకా బలీయమై నేపాలు స్వాతంత్ర్యం దృఢమైన సరకులమీద ప్రతిష్ఠితం కాగలదని ఆశిస్తున్నాను. నేపాలు భారతదేశాల స్నేహబంధాలు కూడా కాలక్రమేణ మరింతదృఢతరం కాగలవని నా విశ్వాసం."

### ప్రధానమంత్రికి బహుమానాలు

ఖట్మాండూ, జూన్ 19: నేపాలు ప్రభుత్వతరపున నేపాల్ ప్రధానమంత్రి మహారాజా మోహన్ షంషేర్ భారతప్రధాన మంత్రి పండితి నెహ్రూకు నేపాలుశిల్పులు తయారుచేసిన కొన్ని లోహదారువస్తువులు చక్కని పనితనంగలవి బహూకరించారు.

## భారత-పాకిస్థాన్ అనుమతి నిబంధనల సడలింపుపై సమాధానం

### ఢిల్లీ సంప్రతింపులు ఫలించినట్లు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 19 ఇండియా పాకిస్థాన్ల ముఖ్య ప్రయాణ నిబంధనలను సడలించే విషయమై ఉభయదేశాల ప్రతినిధులు యిక్కడ జరుపుతున్న సంప్రతింపులుయించుమించు పూర్తి అయినవనీ, దాదాపు చర్చనీయాంశ ప్రణాళికలోవున్న అన్ని అంశాలమీద చాలవరకు అంగీకారం కుదిరిందనీ, ఈవేళ యిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది. రేపటి అంతిమ సమావేశంలో ఈ మూడవాణీ నిర్ణయాలన్నీ లిఖితంగా పొందుపరచబడతాయి. ఈ సిఫార్సులను దరిమిలాను ఉభయదేశాల ప్రభుత్వాలూ ఆమోదించవలసి వుంటుంది.

పాకిస్థాన్ ప్రతినిధులు ఈ క్రింది నిబంధనలను తొలగించడానికి అంగీకరించారు:-

పాకిస్థాన్‌కు కాగోరే ప్రయాణీకులు ఆదాయపుపన్ను చెల్లించినట్లు రసీదులు తీసుకురావాలనే నిబంధన సడలించ బడుతుంది.

పాకిస్థాన్‌కు వచ్చేముందు పాకిస్థాన్ అధికారులకు ఆ విషయాన్ని 6 వారాలు ముందుగానే తెలియజేయాలి. అనే నిబంధన కూడా తొలగించబడుతుంది.

పాకిస్థాన్‌లో బంధువులెవరైనా జబ్బుపడితే సివిల్ సర్జన్ ఫలానావ్యక్తి పలానాజబ్బుతో తీసుకుంటున్నట్లు సర్టిఫికేటు ఇస్తేనే గాని, ఇండియానుంచి వారిబంధువులెవర్నీ ఇదివరకు వెళ్ళనిచ్చేవారుకారు; ఇకముందు, అర్జెంటుకేసుల్లో యీ నిబంధన సడలించడానికి పాకిస్థాన్ ప్రతినిధులు అంగీకరించారు.

భారతదేశ ప్రతినిధులు యీ క్రింది సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి అంగీకరించారు:

ఒకటి, వ్యాపారంమీద ఇండియానుంచి పాకిస్థాన్‌కు ఎవరైనా ఎన్ని పార్సిలయినా వెళ్ళటానికి పెర్మిట్లు ఇవ్వబడతాయి. అయితే, పాకిస్థాన్ కూడా ఇదేవిధంగా పర్మిట్లు ఇవ్వాలి. రెండు, ఇండియానుంచి పాకిస్థాన్ కూ పాకిస్థాను నుంచి ఇండియాకూ ప్రభుత్వపు పనిమీద వెళ్ళేఉద్యోగులకు మామూలు ప్రయాణానుబంధనలు వర్తింప చేయబడవు. మూడు, పెర్మిట్లు ఇవ్వటం విషయంలోఏమైనా అసౌకర్యాలుజరిగితే వాటిని విచారించడానికి అధికార్లనునియమించటమూ అవుతుంది.

భోక్రాఫార్ మీదుగా ఇండియానుంచి పాకిస్థానుకు ముస్లింలను వెళ్ళనివ్వటం విషయమై యింకా నిర్ణయంఏదీ జరగలేదు.

## కొరియా తూర్పుతీరంలో కమ్యూనిస్టుల తీవ్ర ప్రతిఘటన

టోకియో జూన్ 20: కొరియా తూర్పు రంగంలో సమితిసేనలకు, నేడు కమ్యూనిస్టుల ప్రతిఘటన తీవ్రంగా వుంది.

వసంతఋతు విజృంభణం విరిసి పోయిన అనంతరం తిరిగి కమ్యూనిస్టులు దృఢమైన రక్షణ శ్రేణిని నిర్మించుకొన్న చిహ్నాలు ఇప్పుడు మళ్ళీ పొడగట్టు తున్నాయి.

కాన్‌సాంగ్ నుంచి జామ్‌గాంగ్ వరకూ ఇప్పుడు తూర్పు రంగంలో ఈ ప్రతిఘటన కనిపిస్తున్నది సమితి సేనలకు, కమ్యూనిస్టులకు ఇచ్చట హోరాహోరీగా పోరాటం జరుగుతున్నది. జామ్‌గాంగ్ వద్ద పొడవునా కమ్యూనిస్టులు ఈ రంగం తమ రక్షణ శ్రేణిని పటిష్టపరచుకొన్నట్లు స్పష్టంగాకనిపిస్తున్నది.

కుంచ్యోకు ఈశాన్యంగా కూడా సమితి బలాలు తీవ్ర ప్రతిఘటనకు గురి అవుతున్నాయి. ఇచ్చట గూడా కమ్యూనిస్టులు విస్తృతంగా రక్షణ శ్రేణులను నిర్మించుకుంటున్నారు. పశ్చిమ రంగంలో ఇంజన్ నదీ ప్రాంతంలో సమితిశక్తి బలాలు కమ్యూనిస్టులపోరు పెరుకుతున్నాయి. చదురుగా తిప్పవారికి, పిరికి ఈ ప్రాంతంలో పోరాటాలు జరగడంలేదు.

కొరియాలో తమ ముప్పాంగు విమానాలు కమ్యూనిస్టు విమానాలను అరికట్టినవి మరి గొట్టాయని, వాలిగింటిని ఎందుకూ పనికి రాకుండా చేశాయని అమెరికన్ పత్రికలు వైమానిక బలంవారు ప్రకటించారు. సమితి తాలూకా విమానాలను పిరికిటిని ఉత్తర కొరియన్లు పడగొట్టినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

## గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ బ॥ ద్వితీయ
1951 సం॥ జూన్ 21 గురువారం
సు॥ ద్వితీయ ప 10-22 ఉ పా రా 2-40వర్జ్యం
ప 12-25 ల 1-50 కు.

బ॥ తృతీయ జూన్ 22 శుక్రవారం
సు॥ తృతీయ ఉ 7-1 చవితి తె 4-12 శ్ర
రా 12-32 వర్జ్యం ఉ 6-18 ల 7-46 కు.

# ఆంధ్రపత్రిక

ఒడుదేయుని యొనరించిన వరవని,
శుద్రియము తన మనంబున కగు ఈ
వౌరులకు నవిపేయుటకునికి పరాయణము
పరమదర్మవచనముం కెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ జ్యేష్ఠ బ॥ ద్వితీయ
గురువారం

## టెహరాన్ సంప్రతింపులు

ఆంగ్లో - ఇరానియన్ నూనె కంపెనీ భవిష్యత్తు గురించి గత వారముగ జరుగుచున్న సంప్రతింపులలో ప్రతిష్టంభనము ఏర్పడినది. కంపెనీ నికరాదాయములో నాల్గవ వంతు మొత్తమును పరిహారము ఖాతాకు జమ వేసి, మిగత మొత్తమును తమకు చెల్లింపవలెనని పర్షియా ప్రభుత్వము చేసిన ప్రతిపాదనను బ్రిటన్ తిరస్కరించుటతో పరిస్థితులు విషమించినవి. సమస్య తిరిగి మొదటికి వచ్చెను. నూనె పరిశ్రమను జాతిపరము చేయుచు పర్షియా ప్రభుత్వము చేసిన శాసనమే చెల్లదని బ్రిటిష్ ప్రతినిధివర్గము వాదింప నారంభించెను. ఇంతదూరము సంప్రతింపులు జరిపినలనంతరము బ్రిటిష్ ప్రభుత్వము పర్షియా ప్రభుత్వము అధికారమును, హక్కును ప్రశ్నించుట రాజనీతిజ్ఞత ఏరీతి మాత్రమును గాదు. బ్రిటిష్ విదేశాంగ మంత్రి లోగడ చేసియుండిన ప్రకటనలకు ఇది పూర్తిగ విరుద్ధమని కూడ చెప్పవలెను.

ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ భవిష్యత్తును గురించి సంప్రతింపులు జరుపుటకు సిద్ధపడినపుడే నూనె పరిశ్రమను జాతీయము చేయుటకు పర్షియా ప్రభుత్వమునకు హక్కు గలదని బ్రిటిష్ ప్రభుత్వము అంగీకరించినట్లయ్యెను. ఒకవిధమైనజాతీయకరణమునకు బ్రిటన్ సమ్మతించునని విదేశాంగమంత్రి చెల్లడించిన తరువాత, పర్షియా ప్రభుత్వ హక్కు, అధికారముగురించి చర్చలు జరుపుటకు అవకాశము లేదు. బ్రిటిష్ ప్రతినిధివర్గము ఈ దశలో ఇట్టి వాదమును చేయుటనుబట్టి, ఏదో ఒకవిధముగ శాలయాపన చేసిన, పర్షియాలో పరిస్థితి విషమించి ప్రభుత్వము విధిలేక తమ వాదమును అంగీకరించగలదని ఆశించుచున్నట్లు భావింపవలసియున్నది.

బ్రిటన్, అమెరికాలు ఈవిధముగ పర్షియా ప్రభుత్వమును ఇరుకునబెట్టి తమ లక్ష్యమును సాధింప ప్రయత్నించిన మొదటికే మోసము రావచ్చును. పర్షియా ఆర్థిక వ్యవస్థ పూర్తిగ నూనె పరిశ్రమపై ఆధారపడియుండెను. ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ చెల్లించు మొత్తము లే పర్షియా ప్రభుత్వమునకు ఉన్న ఆదాయము. ఆ మొత్తమును చెల్లింపకున్న పర్షియా ప్రభుత్వము ఆర్థికముగ దెబ్బతిని, ఆత్మరక్షణకై ఆంగ్లో-ఇరానియన్ కంపెనీతో రాజీకి రాగలదనీ బ్రిటిష్ ప్రభుత్వము ఆశించుచున్నది. కనుకనే మార్చి మాసము నుండి పర్షియా ప్రభుత్వమునకు నెలసరి మొత్తముల చెల్లింపును నిలిపివేసెను.

ప్రభుత్వ నిర్వహణకే పైకము లేని పర్షియా ఇంతటి పరిశ్రమను ఎట్లు [illegible] గలదు? పర్షియా ప్రభుత్వ [illegible]స్థితిని స్వీయ ప్రయోజనకు వినియోగించుకొనె [illegible]

బ్రిటన్ అమెరికాలు ప్రయత్నించుట వలననే పరిస్థితి ఇంతగ విషమించెను. 1917-20 సంవత్సరముల మధ్య ఇరాన్‌లోని రష్యన్ రాయబారి పర్షియనుల మనఃప్రవృత్తిని గురించి తెలిపిన అభిప్రాయమును బ్రిటన్, అమెరికాలు జ్ఞప్తికి తెచ్చుకొనిన ఈ సమస్య సులభముగ పరిష్కారము కాగలదు. "పర్షియనులు కొంత కాలము బ్రిటన్‌నుండి లాభములు పొందవచ్చును మరికొంత కాలము రష్యానుండి లాభములు పొందవచ్చును. కాని వారుమాత్రము ఎవ్వరికీ అమ్ముడు బోరు పర్షియాను కొనడము ఎవరికీ సాధ్యముగాదు." సోవియట్ రాయబారి తెల్పిన ఈ విషయమును బ్రిటన్ గుర్తించిన ఆర్థిక ఇబ్బందులు కల్పించి పర్షియా ప్రభుత్వమును లొంగదీయుటకు ప్రయత్నించదు.

టెహరాన్ సంప్రతింపులు భగ్నమైనవని భావించి, తమ అపీళులు, ఆస్తుల రక్షించుకొనుటకు సైనికచర్యలను గురించి ఆలోచించుట కంటె, ఇప్పుడేర్పడినది తాత్కాలిక ప్రతిష్టంభనమేనని విశ్వసించి, ఆ ప్రతిష్టంభనమును తొలగించుటకు బ్రిటన్ ఎదురు ప్రతిపాదనలు చేయుట అవసరము. నికరాదాయములో సగభాగ మిచ్చుటకు బ్రిటన్ ఇదివరకే సమ్మతించినది గనుక పర్షియా ప్రతిపాదనలు ప్రాతిపదికగ క్రొత్త పరిష్కార పద్ధతిని సాధించుట అసాధ్యముకాదు.

## వృత్తి కళాశాలల ప్రవేశం

### విద్యలో వెనుకబడిన బ్రాహ్మణులకు సౌకర్యం

మదరాసు, జూన్ 20: "సాంఘికంగాను విద్యలోను వెనుకబడి యున్నవారికి ప్రత్యేక సౌకర్యములు విద్యా విషయము నందివ్వవచ్చని రాజ్యాంగ సవరణ చట్టంలో గలదు. కాని అట్టి తెగలు ప్రత్యేకంగాలేవు. ఆ నిర్ణయం ఎవరు చేయాలో స్పష్టీకరించలేదు. కనుక అభ్యర్థులలో మార్కులు తక్కువ వచ్చినా, వారి కుటుంబాలలో ఉన్నతవిద్య నేర్చినవారు లేకున్నచో అట్టివారికి వృత్తి విద్యాలయములందు ప్రవేశమునకు అవకాశం కల్పించాం" అని ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు నేడు విలేకరులగోష్ఠిలో ప్రశ్నలకు బదులుచెప్పిరి. అర్చకులుమున్నగు బ్రాహ్మణ కులములవారు విద్యావిషయమున వెనుక బడినవారుకదా, వారి గతేమని ప్రశ్నించగా పైరీతిగా చెప్పారు.

నిన్నటి ప్రకటనను విపులీకరించుచు వారిట్లు చెప్పారు:- నిరిటి దరఖాస్తులను బట్టి ఇంజనీరింగ కాలేజీలకు సూటికి 50, వైద్య కళాశాలకు 40 మార్కులు పైన వచ్చినవారే అంతా దరఖాస్తు చేయుచున్నారు. అందుచే అవి కనిష సంఖ్యగా నిర్ణయించి, ముందు అంతకు తక్కువ వచ్చిన వారందరిని తొలగిస్తారు. పైన మార్కులు వచ్చిన వారిల్లో హరిజనులు 15%, వెనుకబడిన జాతులవారు 25% వుంటే, వారిని ఎంచి మిగిలిన 60% మార్కులు సమర్థత ప్రకారం ఎంచెదరు. రిజర్వుచేసిన 40% వంతుకు తక్కువమంది మొదటిసారి ఎన్నికలో వెనుకబడిన జాతులవారు వచ్చినచో చాలని వాటికి ఆ జాతులలో యింకను తక్కువ మార్కులు గలవారిని ఎంచెదరు. నిరుడు హరిజన దరఖాస్తులు 6% యుండెను. వారికై ప్రత్యేకించిన స్థానములు నిరుడు బ్రాహ్మణులకు యివ్వబడెను. ఈసారి అవి 60%పోటీస్థానాల సంఖ్యలో చేర్చబడును. ప్రభుత్వానికి తోచినట్లు ఎంచితే తిరిగి కోర్టులలో దావాలు రావచ్చు. అందుచే స్కూలరు షిప్పుల కొరకు తియారు చేసిన వెనుకబడిన జాతుల జాబితా యిందుకు యిరుదుపయోగిస్తున్నాము, వైద్యకళాశాలలో 20% స్త్రీలకు ప్రత్యేకించితిమి. కాని నిరుడు 80% వంతు స్త్రీలు పోటీలో నిలచి అర్హతబట్టియే సీట్లు సంపాదించిరి కనుక యీ ప్రత్యేకించుట అవసరము కావచ్చు.

జిల్లావారీగా సీట్లు నిరుడు నిర్ణయించలేదు. ఈసారిగూడ ప్రాంతీయంగా నే నిర్ణయింతురు.

సెలక్షను కమిటీలలో అధ్యక్షులు కాక, వేరొక ఉద్యోగేతర సభ్యుడుండును. ఒక ప్రిన్సిపాలు వారికి సహాయం చేయునుగాని, సభ్యుడుగ నుండడు. కమిటీవారు ఎంచిన పిదప, వివిధకాలేజీల ప్రిన్సిపాల్సు కలసి, ఏ కాలేజీ కెవరిని చేర్చుకోవాలో నిర్ణయింతురు. అన్ని కాలేజీల మొత్తం ఎన్నిక కమిటీ సభ్యులిద్దరి. ఒకేసారి చేయుదురు. వారు ఆయాప్రాంతాలకు పోయి, అభ్యర్థులను కుదువ పరీక్షింతురు అని ముఖ్యమంత్రి చెప్పెను.

## బొంబాయి పత్రికారచయితల సంఘం తీర్మానం

బొంబాయి, జూన్ 19: రాజ్యాంగ సవరణ బిల్లును పాసు చేయించి నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, బొంబాయి పత్రికా రచయితల సంఘం ఈవేళ ఒక తీర్మానం చేసింది.

ఆర్. కె. కరంజియా, కే. ఎ. అబ్బాస్ మొదలైన పలువురు పత్రికా రచయితలకు రష్యాకు వెళ్లడానికి పాసుపోర్టులు ఇవ్వనందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ మరొక తీర్మానంకూడా చేయబడింది.

## బీహార్‌లో నెహ్రూపర్యటన

(1 వ పేజీ తరువాయి)

పట్టీలో ఉచిత క్షీరకేంద్రం వుంది. ఫారార్‌లో గూడా ఇట్టి కేంద్రం ఒకటి వుంది. చంటిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చట ఉచిత సౌకర్యాలుఏర్పాటు చేయబడినాయి. నెహ్రూ వీటిని పర్యవేక్షించారు

ఈమ పీడితములైన ఈ ప్రాంతాలలో ప్రభుత్వం రేమను పాపులు పెట్టించింది. అర్ధ రూపాయకు సేరు బియ్యం చొప్పున ఇస్తున్నది వస్త్రాలను ఉచితంగా దానం చేస్తున్నది నెహ్రూ ఈ పాపులను చూచారు నార్కటియం వద్ద రెండువేల మంది కార్మికులు ఒక కాల్వను బాగు చేస్తున్నారు. ఈ కాల్వ ఒండ్రువేసి, నీటిపారుదలకు అనువుగా లేకుండాపోయింది. ఇప్పుడు దీన్ని బాగుచేస్తే, 86వేల ఎకరాలు సాగవుతాయి. నెహ్రూ వీరి పనిని గూడా పరిశీలించారు.

ఈ దారిపొడుగునా జనం తండోపతండాలుగా నిలబడి నెహ్రూకు స్వాగతం ఇచ్చారు. ఇష్టేట్లప్పుడు వచ్చేటప్పుడుగూడా ఇదేవరుస. వేలకొలది కంకాలను ఎత్తివారు, గాంధీ మహాత్మాకుజై, జవహర్‌లాల్ నెహ్రూకుజై, నెహ్రూ సర్కార్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

ఈ దారిపొడుగునా జరిగిన బహిరంగ సభలలో ఉపన్యసిస్తూ తనకు జయ జయ ధ్వానాలు చేయడానికి బదులుగా 'జయ్ హింద్' అన్న నినాదం చేయవలసిందని ప్రజలను కోరారు.

మధుబని రైలు స్టేషన్‌వద్ద కొంతమంది సోషలిష్టులు తమ పార్టీపతాకాలతో వచ్చి, ఏవో నినాదాలు చేశారుగాని, ప్రజల హర్షధ్వానాలలో, జయజయ నినాదాలలో అవి మునిగిపోయాయి.

ఏ గ్రామానికి ఆ గ్రామంలో చిన్న చిన్న కమిటీలను ఏర్పాటు చేసుకొని వీదలకు సహాయంగా తగిన కార్యక్రమాలను నిర్వహించవలసినదిగా నెహ్రూ ప్రజలకు హితోపదేశం చేశారు. ఆకలితో పొట్టలు అంటుకుపోయి, కట్టుకు నేందుకుగూడా సరిగ్గా గుడ్డలు లేక అలమటిస్తున్న జనాన్ని చూసినకొద్దీ తన హృదయం ద్రవించుకుపోతున్నదని, దేశంలోని దారిద్ర్యాన్ని ఎంత తొందరగా పారద్రోలితే, అంత మంచిదన్న భావం తనకు కల్గుతున్నదని పండిట్ నెహ్రూ వివరించారు. అందు నిమిత్తం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తలపెట్టిందని, వాటిని ఆయన వారి ఎరుకకు తెచ్చారు. జమీందారీలను రద్దుచేయడం ఇందుకు ఒకమార్గం. అయితే, ఇది మొదటిపని మాత్రమే. ఇంకా ఎన్నో పనులు చేస్తానేగాని, ఈసమస్య పరిష్కారం కాదు ఈలోపున ప్రభుత్వం బీహారుకు అన్నవస్త్రాలను ఉరికిస్తున్నది అని చెప్పారు.

సాయంత్రం దర్భాంగాలో ఒక బహిరంగసభ ఏర్పాటు చేశారుగాని, దూరశ్రవణ యంత్రాలు పాడైపోయిన కారణంగా నెహ్రూ ఉపన్యసించకుండానే పాట్నాకు పయనమై వెళ్లారు. పభకువచ్చిన లక్షలాది ప్రజలు నిరుత్సాహపడి, దూరశ్రవణ యంత్రాలను పాడుచేసి, వేదికను తగులపెట్టి, చెదరకొట్టడానికి వచ్చిన పోలీసులమీద రాళ్లురువ్వి, నానా హంగామా చేశారు. ఇదంతా నెహ్రూ పాట్నాకు పయనమైపోయిన తర్వాత జరిగింది.

### పాట్నాకు ఆగమనం

సాయంత్రం ఆరుగంటలకు నెహ్రూ దర్భాంగానుండి పాట్నాకు విమానంమీద వచ్చారు. శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ సత్యనారాయణసిన్హా ప్రభృతులు ఆయనతోపాటు వచ్చారు. నెహ్రూకు స్వాగతం ఇవ్వడానికి గాను 10 వేలమంది ప్రజలు, బాలురు, బాలికలు విమానాశ్రయానికి వచ్చారు. డా॥ ఎం. ఎస్. ఆశీ ప్రధానని విమానాశ్రయంవద్ద స్వీకరించి, మంత్రులకు వారికి ఆయన్ను పరిచయం చేశారు. అచ్చట చేరిన బాలురతో బాలికలతో ఒక పదినిమిషాలపాటు గడిపి, నెహ్రూ సరాసరి ప్రభుత్వ భవనానికి వెళ్లారు.

### బహిరంగసభ

సాయంత్రం 7 గంటలకు గాంధీ మైదానంలో బహిరంగ సభ జరిగింది. పూర్వం గాంధీజీ ఎప్పుడూ ఈ మైదానంలోనే బీహారు వచ్చినప్పుడల్లా ప్రార్థన సమావేశాలు జరిపేవారు. నేటి ఈ సభకు వచ్చిన జనం జనపాట్నాలో ఇంతవరకు జరిగిన ఏసభకూ వచ్చి వుండలేదు. వేదిక దేవదారు మండలతో అలంకరించబడింది. త్రివర్ణ పతాకలతో అలంకరించబడింది. వేదిక ఎనిమిది అడుగుల ఎత్తుగా నిర్మించబడింది. ఈ వేదికమీదనుండి నెహ్రూ ఇలా ఉపన్యసించారు:

"బీహారులో ఆహార పరిస్థితి ఎట్లావున్నదో తెలుసుకుపోదామని నేను ఇచ్చటకు వచ్చాను. ఈ సమస్య చాలా బ్రహ్మాండమైనది. దీన్ని పరిష్కరించడంలో భారత ప్రభుత్వం చేతకానిదైపోతే అందుకు నేను సంపూర్ణమైన బాధ్యత వహించడానికి సిద్ధంగా వున్నాను. మీరంతా కలిసి నన్ను ఈ దేశానికి ప్రధానమంత్రిని చేశారు. అందువల్ల ఇందుకు నేను వ్యక్తిగతంగా గూడా బాధ్యత వహించవలసిన అవసరం వుంది. దేశంలో ఏమూల ఏమిజరిగినా, అందుకు నేను, భారత ప్రభుత్వమూ గూడా బాధ్యత వహించక తప్పదు.

దేశంలో తిరుగు అయినదానికి, కానిదానికి భారత ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించడం పరిపాటి అయిపోయింది. ఈ మధ్యనే ఈ పట్టణంలో జరిగిన ఒక సభలో మేము రాజీనామా చేయడం యోగ్యమన్న కోరికగూడా ప్రకటించ బడినట్లు వింటున్నాను. నిజానికి మేము గూడా అలిసి వున్నాం. అయినా, ఇట్టి విమర్శలు వస్తున్నాయి గనుక మైమాటలను నేను గట్టిగా చెప్పవలసి వచ్చింది.

బీహారు ఇప్పుడు లోనౌతున్న కష్టాలను గూర్చి గూడా కొంత మాట్లాడ దలచుకొన్నాను. ఈ కష్టాలను ఎదుర్కొనడానికి భారతి ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వమూ, ఎంత కష్టపడుతున్నదీ మీకు తెలియనిది కాదు. బీహారులో అతివృష్టి అనావృష్టి బాధలు ఎక్కువగా దాపురించాయి. ఇవి మనుష్యుని అధీనంలోవుండే విషయాలు కావు. అయినా, తొందరపడి తగినచర్యలు తీసుకుంటే పరిస్థితి ఇంతకంటే తొందరగా [illegible]

## యూరపురక్షణ

### సైన్యాధిపతులతో ఐసెన్‌హోవర్ సంప్రతింపులు

పారిస్, జూన్ 19: జనరల్ ఐసెన్‌హోవర్, ఆయన క్రింది సైన్యాధిపతులు ఈ రోజున ఇక్కడ సుప్రీం కేంద్ర కార్యాలయంలో సమావేశమై, యూరపురక్షణకు సంబంధించిన వ్యవహారాలన్నిటిని కూలంకషంగా పరిశీలించారు

జనరల్ ఐసెన్‌హోవర్, ఉపసర్వసైన్యాధిపతి ఫీల్డు మార్షల్ బైరాంట్‌మాంట్‌గోమెరికాక ఆరురాజ్యాలకు చెందిన ముగ్గురు అడ్మిరల్సు, ఏడుగురు జనరల్సు ఈ సమావేశంలో వాల్గొన్నారని కేంద్ర కార్యాలయం ప్రకటించినది.

### ఆంగ్లో-జపాన్ ఆర్థిక సంప్రదింపుల ప్రతిష్టంభన

టోక్యో, జూన్ 19: వ్యాపార లావాదేవీల పరిష్కారం విషయమై బ్రిటన్, జపానులమధ్య ఇక్కడ జరుగుచున్న సంప్రదింపులలో నేడు ప్రతిష్టంభన ఏర్పడినది. 170 లక్షల వ్యాపార ఋణాన్ని బ్రిటన్ డాలర్లలో చెల్లించవలెనన్న షరతులమీద ఈ ప్రతిష్టంభన ఏర్పడినది

అయితే ఈ వాణిజ్య ఒప్పందంద్వారా ముడి సరుకులు తమకు లభించేట్లయితే ఈ షరతు అవసరం ఉండదని జపాన్ పత్రికలు సూచించినవి.

అదుపులోకి వచ్చివుండేది.

జరిగిన మూడు నెలలుగా భారత ప్రభుత్వమేమి, రాష్ట్ర ప్రభుత్వమేమి తీసుకొన్న చర్యలకు ఫలితంగా ఆహారపరిస్థితి కొంతవరకు అదుపులోకివచ్చింది. పరిస్థితి అగుపులోకి వచ్చింది అని అంటే, పూర్తిగా పరిష్కరింపబడినదని అర్థంకాదు. ఇది తేలిగ్గా పరిష్కారమయ్యే సమస్యకాదు. అయినా అన్నంలేక, జనం మాడిచావ వలసిన స్థితి మాత్రం బీహారుకు ఏర్పడదు.

బీహారులో లాగానే, మద్రాసు మొదలైన కొన్ని రాష్ట్రాలలో గూడా ఆహారపరిస్థితి ఆధ్వాన్నంగా వుంది. అందువల్ల ఈసమస్యను స్థిరంగా పరిష్కరించడానికి తగిన మార్గాలను అనుసరించాలి. అప్పుడుగాని మనకు పురోభివృద్ధి కల్గదు. అమెరికానుంచి, అక్కడనుంచి లక్షలకొద్దీ టన్నుల ధాన్యాన్ని తెప్పిస్తున్నామనుగాని ఇట్టి దిగుమతులతో ఈసమస్య సుస్థిరంగా పరిష్కారం కాదు. అందువల్ల దామోదరలోయ ప్రాజెక్టు, భాక్రా, హీరాకుడ్ ప్రాజెక్టు, కోసీ ప్రాజెక్టు మొదలైన నిర్మాణాలనుప్రారంభించాము. కోసీ ప్రాజెక్టుతో బీహారు ఆహార సమస్య పరిష్కారం కాకపోవచ్చు. దీనికి 177 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. డబ్బును గూర్చి నేను వెనకాడదలచుకోలేదు. త్వరలో పని ప్రారంభించడమే నా మతం.

దేశం అభివృద్ధిపొందాలంటే దేశసౌభాగ్యాన్ని మనం ఎక్కువచేయాలి. దేశసౌభాగ్యంఅంటే వెండి, బంగారూ అని అర్థంకాదు. కష్టపడిమనుష్యుడు తోటిమానవుల వినిమయంకోసం తయారుచేసే ప్రతివస్తువూ దేశసౌభాగ్యమే అవుతుంది. మంత్రులకు చింతకాయలు రాలవు. కష్టపడితే ఫలందక్కుతుంది.

ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరూ విమర్శిస్తున్నారు. కాని ఒక్కరోజులో ఇట్టిసమస్యలు పరిష్కారంకావని వీరు గ్రహించడంలేదు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించడానికి ప్రభుత్వం తీవ్రప్రయత్నాలు చేస్తున్నది. ప్లానింగుకమిషన్ వారు ఇందునిమిత్తం పథకాలు తయారుచేస్తున్నారు. సాంకేతికనైపుణ్యం లేనిదే వీటిని అమలుజరపడం కష్టం. మనకు వున్న సాంకేతికనిపుణులు కొద్దిమంది. ధనం విషయంగూడా అంతంతమాత్రంగానే వుంది. అందుచేత, వేటిని ముందు నిర్వహించాలో, వాటినే ముందునిర్వహించాలన్న విషయం పెట్టుకొన్నాం. అన్నిపథకాలను ఒక్కసారిగా అమలుజరపడం యీ పరిస్థితులలో అసాధ్యం.

ప్రజలు గూడా ఈ సమస్యలను పరిష్కరించడంలో వారి విధ్యుక్త ధర్మాన్ని వారు నిర్వహించాలి. రమ్యాను చూడండి. ప్రజలు ఎంతకష్ట పడితే, ఆదేశం ఇంతేదయింది. అమెరికాను చూడండి. కష్టపడి ఆదేశ ప్రజ దాన్ని అంతేదాన్ని చేసుకున్నారు. మన దేశంలో రైతు ఎకరానికి 10 మట్లు పండిస్తే, అమెరికాలో రైతు ఎకరానికి 40 మట్లు పండిస్తున్నాడు.

ఇంతవరకు దేశానికి నాయకత్వం వహించిన మాబోటివాళ్లంతా ముసలివాళ్లయి పోయినారు. మా అందరి జీవితాలు జీవితపు పశ్చిమదిశకు వాలిపోయినాయి. భవిష్యత్తు ఇక యువకుల చేతుల్లో ఉంది. మన యువకులను చూస్తే నాకు విచారం వేస్తున్నది. వారికి చదువుమీద శ్రద్ధలేదు. జ్ఞానం సంపాయించ ఆసక్తి లేదు. క్రమశిక్షణ పాడై అంటేనే వారికి గిట్టకుండా పోతున్నది. వీరిని బాగు చేసే బాధ్యత అంతా మన విద్యాసంస్థల మీద వుంది.

నెహ్రూ తన ఉపన్యాసాన్ని ముగిస్తూ బెంగుళూరులో జరగనున్న ఏ.ఐ.సి.సి ప్రసక్తి తెచ్చారు. ఈ సమావేశం చాల ప్రముఖమైనదని, దేశం ఎదుర్కొంటున్న అనేక ముఖ్య సమస్యలు అచ్చట చర్చకు రాగలవని ఆయన చెప్పారు.

### కోసీ నదీప్రాంత సందర్శనం

పాట్నా, జూన్ 20: ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ యీవేళ ప్రొద్దున ఒక డకోటావిమానంలో కోసీనదీ ప్రాంతాన్ని సందర్శించి వచ్చారు. కోసీనదిలో యేటా జులై ఆగస్టులలో వరదలు ప్రారంభమై పరిసరప్రాంతాలు జలమయమై పోతూవుంటాయి. నది అప్పుడే కొన్నిచోట్ల ఉగ్రస్వరూపం దాల్చి పరవళ్ళుతొక్కుతోంది. పండిత నెహ్రూ విమానంలో ప్రయాణించినంతసేపూ దాదాపు 8 గంటలు విమానచోదకునిపక్క నేకూర్చుని నదియొక్క గమనవేగాన్ని పరిశీలించారు. ఆకాశంలో దట్టంగామబ్బులు పట్టివుండటంచేత కొన్నిచోట్ల నది సరిగా కనిపించలేదు. సేపాలు భూభాగంలో వున్న వరాహక్షేత్రంవద్ద ఆవకట్ట ప్రాంతంలో నది స్పష్టంగా కనిపించింది. పండిట్ నెహ్రూ విమానం భూమికి 500 అడుగులు 3000 అడుగుల ఎత్తున ప్రయాణం చేసింది.

## రాష్ట్రంలో నూలు కొరత

### తీర్చడానికి ప్రభుత్వ కృషి: పరిశ్రమల మంత్రి వివరణ

మదరాసు, జూన్ 20: ఇండియా ప్రభుత్వము 1945 సం॥ములో తీసిన మగ్గముల లెక్కల ననుసరించి నూలు పంపిణీ చేయుచున్నందున ఈ చిక్కులు ఏర్పడినవని పరిశ్రమలమంత్రి శ్రీ సి. పెరుమాళ్‌స్వామిరెడ్డి నేడు సెలవరి పత్రికా విలేఖరుల సమావేశములో నల్లడించారు. 1945 లెక్కల ననుసరించి రాష్ట్రములో 4,95,943 మగ్గములున్నవనియు, ఇవేవల నూలు సహకార సంఘములద్వారా తీయించిన లెక్కల ననుసరించి మగ్గముల సంఖ్య 8 41 లక్షలకు పెరిగిందని చెప్పారు. ఇందులో షుమారు మూడివవంతు మగ్గములు ఆంధ్ర ప్రాంతములో వున్నాయన్నారు.

సహకార సంఘముల క్రింద ఎన్ని మగ్గములువున్నదీ, బయట ఎన్నివున్నదీ నూలు సహకార సంఘమువారు తియాఉచేసిన జాబితాలను తినిఖీ చేసి జూన్ 15 లోగా ప్రభుత్వమునకు నివేదిక పంపవలెనని ప్రభుత్వము వుత్తర్వు చేసిందనిగూడా మంత్రిగారన్నారు

ప్రస్తుతము నూలు రానినుండి 80% ఈ రాష్ట్రమునకు అందుచున్నదనియు నూలు సరిగా సప్లయి అయినప్పుడు వాస్తవముగ పని చేసే మగ్గముల సంఖ్య తిగ్గగలదనీ 30 వేల చేర్ల నూలు సరిగా ప్రతివెలా అందిన మగ్గములకు నెలకు 18 రోజుల పని ఏర్పడుతుందని మంత్రిగారిన్నారు. ఏప్రియల్‌లో 16 వేలు, మేలో 20 వేలు, జూన్‌లో 20 వేల చేర్ల నూలు చేరిందని చెప్పారు.

### రంగాగారి ఫిర్యాదు

నూలు పంపిణీలో పక్షపాతము జరుగుచున్నదని శ్రీయన్. జి. రంగాగారు శ్రీమెహతాబ్‌కు చేసిన ఫిర్యాదు గురించి చెప్పుచూ వాస్తవముగా బళ్ళారికి గుంటూరు కన్న కొంచెంగా తక్కువగ నూలు ఇచ్చుట జరిగిందన్నారు. అయిన నూమంత్రులకు, కేంద్రంలోని ప్రభుత్వమునకు ప్రత్యేకముగా నూలు పంపిణీలో సంబంధము లేదనియు నూలు పంపిణీ ఖాయిదాపస్తువుల డైరెక్టరు వుత్తర్వుల ననుసరించి లైసెన్సులు కమిషనర్ ద్వారా పూర్వపువాడికం లెక్కలను బట్టి జరుగుతుందనియు ఈవిధంగా శ్రీమెహతాబ్‌కు సమాధానం వ్రాయుచున్నామని శ్రీపెరుమాళ్‌స్వామి రెడ్డిగారన్నారు.

శ్రీయన్. జి. రంగాగారు ఇండియా ప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీమెహతాబ్‌కు నూలు పంపిణీలో పక్షపాతము జరుగుచున్నదనియు, ఇందుకు తార్కాణము గుంటూరు కన్న బళ్ళారికి, ఎక్కువనూలు ఇవ్వటమేనని, మంత్రివర్గమును బలపరచే నేతివారికి నూలు ఎక్కువగ ఇస్తూవున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

జులై నెలలో మదరాసుకు మిల్లులనుండి సన్నము, ముతకరకముల వస్త్రములు చాలా రానున్నవనియు మదరాసులో పనికి వచ్చే 9 గజముల చీరెలు, దోవతులుకూడ వస్తూవున్నవనీ కనుక అగస్టునుండి వస్త్రముల కటకట చాలావరకు తగ్గుతుందని పరిశ్రమల మంత్రి చెప్పారు.

### మెహతాబ్ కార్యక్రమము

పరిశ్రమల మంత్రి శ్రీమెహతాబ్‌గారు 28 తేదీన మదరాసు వచ్చి చేనేత పరిశ్రమయందాసక్తిగలవారిని కలుసు కొనెదరని కూడ శ్రీపెరుమాళ్‌స్వామి రెడ్డిగారు తెలిపారు.

నూలు పరిస్థితిని తెలిపే ఈక్రింది వివరములను విలేఖరులకు ఇచ్చారు. నూలు వ్యాపారము ఏకముఖంగా "లైసెన్సీల" ద్వారా జరుగుతోంది. నూలుకొరతవల్ల కొత్త లైసెన్సులు ఇచ్చుటలేదు. ప్రస్తుతం 4840 లైసెన్సీలు వున్నారు. 125 మందిని "స్టేటునామినీలు"గ నియమించాము. వీరు కలెక్టరు ఉత్తర్వుల ననుసరించి లైసెన్సీలకు నూలుసప్లయి చేస్తారు. ప్రస్తుత ఏర్పాటు ననుసరించి మదరాసుకు 84 వేల చేర్ల ఫ్రీయారనునుండి 22500 చేర్లు కేటాయించారు. వుత్పత్తి తగ్గినందున మిల్లులు పూర్తి కోటా ఇవ్వలేకపోతున్నవి.

| | | |
|---|---|---|
| 1951 | జనవరిలో | 15164 |
| ,, | ఫిబ్రవరి | 17988 |
| ,, | మార్చి | 19320 |
| ,, | ఏప్రియల్ | 18828½ |
| ,, | మే | 18836½ |
| ,, | జూన్ 16 తే వరకు | 16028 |

చేర్ల నూలు వ్యాగ్దానంచేశారు. 36, 40 నంబరు నూలు సప్లయి తగ్గింది నూలు థరలు మార్చిన దరిమిలా 60 నంబరు నూలు వుత్పత్తి ఎక్కువ అయిందన్నారు.

నెలకు 29,780 చేర్ల నూలును చేనేత వారికి సప్లయిచేసేందుకు వీలుగ సప్లయిచేయవలెనని ఇండియా ప్రభుత్వమునకు వ్రాసినామని కూడ మంత్రిగారు చెప్పారు.

## ఫ్రెంచి ఎన్నికల ఫలితాలు

### మళ్ళీ మధ్యస్థ వర్గాల ప్రభుత్వానికి అవకాశం

పారిస్, జూన్ 19: ఫ్రెంచి పార్లమెంటులోని 627 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 614 స్థానాల ఫలితాలు తెలిసినవి. వాటిని పట్టి వివిధ పార్టీలబలాలు ఈవిధంగా ఉన్నవి.

జనరల్ డిగోల్ పక్షం 115 స్థానాలు; కమ్యూనిస్టులు 108; సోషలిస్టులు 103; మితవాదులు; స్వతంత్రులు 99, రాడికల్స్ 92, ఎం. ఆర్. పి. (క్యాథలిక్) 81; ఇతరులు 21.

ఇంకా దిగువ రైన్ ప్రాంతంలో 9 స్థానాలు, ఫ్రెంచి న్యూగినీలో 2 స్థానాలు ఫ్రెంచి పసిఫిక్ ద్వీపాల్లో ఒకస్థానం న్యూ కెలడోనియాలో ఒక స్థానం తేలవలసి ఉన్నది. చివర రెండు స్థానాలకు ఎన్నికలు ఇకముందు జరుగుతవి.

కొత్త పార్లమెంటు జులై 5వ తేదీన సమావేశమైనప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. మధ్యస్థ వర్గాల నాయకులు ఎన్నిక ఫలితాలకు చాలా సంతృప్తిని వెల్లడిస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వంలో జేరటానికి డీగోల్ అంగీకరించకపోతే కొంచం చిక్కు ఏర్పడగలదు.

ఫ్రెంచి పత్రికలు చాలాభాగం ఈ ఫలితాలకు సంతృప్తిని వెల్లడిస్తూ, దేశంలో రిక్ 1 కి రు 79-11-0




బాబూ, కాస్త కిందికి దిగిరండి! —శంకర్స్ వీక్లీ

## పంజాబ్‌లో అధ్యక్షుని పరిపాలన

(1 వ పేజీ తరువాయి)

ఎంచి పరిపాలన సాగించడం ప్రభుత్వోద్యోగులపరమధర్మమని గవర్నరు స్పష్టపరిచారు. న్యాయంగాను, ధర్మంగాను పరిపాలించాలనీ, మత తత్వాన్ని సంపూర్ణంగా విస్మరించాలనీ, ఉన్నతి ప్రమాణాలనుబట్టి పరిపాలన కొనసాగించాలనీ ఆయన ప్రభుత్వోద్యోగుల నందరినీ ఉ

ఉల్లాసముగా నుండుడు! స్నానమునుచేసిన పిమ్మట, శరీరమంతటను చార్మిన్ టాల్కమ్ పౌడర్ అద్దుకొనినయెడల మీరు ఎంతో ఉల్లాసముగా నుందురు ఎంత చల్లదనము! దివ్యమైన చల్లని సౌఖ్యానుభవము! మృదువుగా నుందురు! సున్నితమైన భాగములపై చార్మిన్ టాల్కమ్ పౌడర్ ఎక్కువగా అద్దుకొనినచో, దాని పొర నట్టువలె మృదువుగానుండి, మీ శరీరమును పెళుసుబారనీయదు సౌఖ్యముగా నుందురు! స్వల్పవ్యయముతో సౌఖ్యమనుభవించుటకు చార్మిన్ టాల్కమ్ పౌడర్ ను తరచుగానూ, విరివిగానూ వాడుడు ఇదియేఅందమునకు సౌఖ్యమునకురహస్యము



చార్మిన్

టాల్కమ్ పౌడర్

మనోహరముగా సుఖమునిచ్చు పరిమళముగంధి. కార్గిల్ వారి చార్మిన్ పరిమళ ద్రవ్యములలో ముఖమునకు ఉపయోగించుటకు అన్ని విధములైన శరీరములకును సంపూర్ణముగా తగియుండెడు, సర్వోపయుక్తములగు ప్రశస్తమైనక్రీము, స్నోలుదెండు గలవు

CH-77/1



క్రిక్కిరిసిన 16-వ వారము

జనతా టాకీస్‌లో (పల్లవరం)

సంసారం

ప్రజలు కోరినందున

జూన్ 8 ఆటలు మ.2, సా. 6, రా. 10 గం.






జర్మన్ తయారి

పులి

డీసెలు యింజన్

హారిజాంటల్, సింగిల్ సిలిండర్, కోల్డుస్టార్టు, పోర్ స్ట్రోక్, సింగిల్ ఫ్లైయీల్, లోక్ ఇంజెక్టర్, ఎస్ కే ఎస్ బాల్ & రోలర్ బేరింగులు, హెవీడ్యూటి

22 హెచ్. పి. రు 2,500/
10 హెచ్ పి. రు. 1,780/

వివరములకు

SOLE AGENTS FOR THE REPUBLIC OF INDIA

హిందూస్థాన్ ఎలెక్ట్రిక్ కంపెనీలి.

95 అపోలో వీధి పోస్టు బొంబాయి 1.

బ్రాంచీలు:
బాంబే కైరు బిల్డింగ్, కనాట్ సర్కస్, న్యూ ఢిల్లీ
10/15, కానింగ్ వీధి, కలకత్తా.
53/B, పెకండ్ లైన్ వీధి, మదరాసు.
రహదారి చెంబర్సు పీతాబుల్డి, నాగపూర్.

HEC 1/3


# రాష్ట్రవార్తలు

## పెరికీడు

కృష్ణా గోదావరి డయోసీజ్, వేమవ్వ సంఘ తృతీయ సమావేశం హనుమాన్ జంక్షన్‌లో యీ 9 న జి. జే. కోటయ్యగారి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి బి. కృపానందుగారు పంపిన నివేదికను టి. ఇశ్రాయేలు, డి. సుందరం, యం. ప్రసాదరావు, బి. త్రినివాసరావుగార్లు నూతన హైయర్ ట్రైనింగ్ స్కూలు స్థాపనావశ్యకతనుగూర్చి ప్రసంగించారు. మిషన్‌వారు కేంద్ర శిక్షణ పాఠశాలను ఎత్తివేసిందుకు తమ విచారాన్ని తెలుపుతూ, హైయర్ సెకండరీ పాఠశాలను స్థాపించే ఉద్దేశంతో రు 20 వేల విరాళం ప్రోగుచేయ ఒక సంఘాన్ని ఎన్నుకొన్నారు డయోసీజన్ కౌన్సిల్‌వారి ఆమోదం లేకుండా మిషన్ ఆస్తులు అమ్మరాదని తీర్మానించారు సంయుక్త కార్యదర్శిగా టి. ఇశ్రాయేలుగారిని ఎన్నుకొన్నారు.

## కోటిపాము

నడిమింటి పతంజలిశాస్త్రిగారి అధ్యక్షతను ఇటీవల జరిగిన బహిరంగసభలో చికిటి పరశురామనాయుడుగారు ఉపన్యసించారు. ఈ గ్రామ ప్రజాపార్టీని స్థాపించి, అధ్యక్షుడుగా పడాల లింగయ్యనాయుడు, ఉపాధ్యక్షుడుగా బురిడి వెంకటస్వామినాయుడు, కార్యదర్శిగా బురిడి సూర్యనారాయణనాయుడు, సహాయ కార్యదర్శిగా పడాల అప్పలస్వామి నాయుడుగార్లు, కార్యవర్గ సభ్యులుగా మరి 16 మందిని ఎన్నుకొన్నారు.

## రజకవాడ

రజకజన వ్యవసాయ సహకారసంఘ మహాసభ ఇక్కడ ఈ 2 వ వి. ఆదివారాయణగారిఅధ్యక్షతనుజరిగింది. తూబాటి నాగభూషణం, బాపట్ల వంకయ్య, నాగూరు పాపయ్య, సైదారపు రామయ్యగార్లు సహకారసంఘాల ఉపయోగాలను వివరించారు. నూతన సంఘాధ్యక్షుడుగా వేమవరపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా అంగలకుదురు అంకారావు, డైరెక్టర్లుగా మరి 5 గురిని ఎన్నుకొన్నారు. సొసైటికి సంబంధించినడబ్బు రికార్డులను నూతన కార్యవర్గానికి అప్పగింత పెట్టమని బాపట్ల రిజిస్ట్రారుగారిని కోరుతూ ఒక తీర్మానం చేశారు. అంకారావుగారి వందనాలతో సభ ముగిసింది.

## చిల్లకల్లు

నందిగామ తాలూకా కాంగ్రెస్ సంఘ యాజమాన్యాన, యీ గ్రామ కాంగ్రెస్ కార్యాలయంలో, యీ 8 వ తేదీ మధ్యాహ్నం, వ్యవసాయకూలీ కోఆపరేటివ్ సభ్యుల మహాసభ వేల్పుల పరమయ్యగారి అధ్యక్షతన జరిగింది. సభా ఉద్దేశ్యాలనుగురించి నందిగామ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు కేసాల బుచ్చిరామయ్య శ్రేష్ఠి, కీ. హెచ్. పూర్ణచంద్ర రావుగారలు ఉపన్యసించారు. 10 కోఆపరేటివ్ సంఘాలకు 8 సంఘాల సభ్యులు సభలలో పాల్గొన్నారు ఆడవులలో నిరుపయోగముగా ఉన్న 2 వేల ఎకరాల భూమిని సాగుచేసి 1200 మంది కూలీలను తొలగించకుండా పూర్వంలాగా సేవ్యానికి ఉత్తర్వు లిప్పించ వలసిందిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయుటకు తీర్మానించడమైనది.

## లంకల గన్నవరం

మానేపల్లిఫిర్కా రైతులు, యీ 16 వ తేదీ మధ్యాహ్నం, స్థానిక పంచాయితీ ఆఫీసులో, జిల్లా వ్యవసాయ కమిటీ సభ్యుడైన డొక్కా రామభద్రుడుగారి అధ్యక్షతన సమావేశమై, లంక పొగాకుపై పన్నును పౌ 1 కి 0-4-0 నుండి 0-8-0 వరకు హెచ్చిస్తూ చేసిన ఉత్తర్వు 1861 ఫసలీనాటికి నిల్వ ఉన్న లంక పొగాకుకు వర్తించకుండాచేయ వలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు.

## రేలంగి

గ్రామ పోషణిష్టుపార్టీ అధ్వర్యాన యీ 16 వ తేదీ రాత్రి 8 గంటలకు బుద్ధిరాజు ఆంజనేయులు రాజుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. రానున్న యెన్నికల్లో సోషలిష్టుపార్టీని బలపర్చవలసినదిగా శ్రీ యర్రమిల్లి పరశింహ్యారావు, శ్రీ పి. వి రత్నంగారలు విజ్ఞప్తిచేశారు. అధ్యక్షుల వందనాలతో సభ ముగిసినది.

## నిడదవోలు

స్థానిక ముస్లింలు యీ 15 వ తేదీన మసీదులో మాజీ డిప్యూటీ కలెక్టర్ జనాబ్ మహబూబ్ ఖాన్ సాహెబుగారి అధ్యక్షతను సమావేశమై, రంజాన్ పండుగకు, గోధుమలు, బియ్యం, పంచదార, బిల్లుబట్టలు, ప్రత్యేక కోటా యిప్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుచూ తీర్మానించారు.

## తిరుత్తణి

ఈ 15వ తే సాయంత్రం జిల్లాబోర్డుసభ్యులగు పి. గోపాలరెడ్డిగారి గృహమందు గుంటూరువాస్తవ్యులు కవిరత్న కోపరాజు రాఘవయ్యచౌదారిగారు తాము రచించిన "కొండవీటిమాపు"అను అమోఘితి కావ్యమును చదివి వినిపించారు. రెడ్డిరాజ్య పతనమును గురించి రసవత్తరముగ యీ పద్య కావ్యమును రచించిన రాఘవయ్యచౌదారిగారిని ప్రశంసిస్తూ, యీకావ్యము త్వరలోనే ముద్రణ భాగ్యమందగలదని ఆశిస్తున్నామని బూనూరు రామానుజులురెడ్డిగారన్నారు. ఈ కావ్యగోష్ఠిలో పురప్రముఖులు పేకమంది పాల్గొన్నారు. స్వ. వి.

## దొంగతనంగా నూలురవాణా చేస్తున్న యిద్దరి అరెస్టు

చీరాల, జూన్ 17. సమీపమందున్న జాండ్రపేట నుండి పర్మిట్ లేకుండా బండిలో యిచ్చటికి రవాణా చేయబడుతున్న 6 గోతాలనూలును స్థానిక డిప్యూటీ తహసీల్దారు బి. రాజారావుగారు,పట్టుకొని యిద్దరిని అరెస్టు చేశారు. నూలు స్వంతదారులు కొందరు పారిపోయారు. జప్తుచేసిన నూలు స్థానిక సబ్ మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేయబడెను. కేసు దర్యాప్తు జరుగుచున్నది. (స్వ.వి.)

## చీరాలలో 106 డిగ్రీల ఎండవేడిమి

చీరాల జూన్ 17: ఇవాళ యిచ్చట ఎండవేడిమి 106 డిగ్రీలు ఉన్నది. వడగాలి గూడా తీవ్రముగా ఉన్నది.

# పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల్లో ఒరిస్సా ఆంధ్రుల ప్రాతినిధ్యం

కటక్, జూన్ 18. నూతన రాజ్యాంగం ప్రకారం ఒరిస్సా రాష్ట్ర శాసన సభకు 140 స్థానములున్నవి. పార్లమెంటులో యీ రాష్ట్రానికి 20 స్థానములున్నవి. అందు, తెలుగు జిల్లాలైన గంజాంకోరాపుట్‌ల ప్రాతినిధ్యము, నియోజకవర్గములను, యీదిగువ పొందుపరుస్తున్నాం.

రాష్ట్ర శాసనసభ స్థానములలో కోరాపుట్ జిల్లా ప్రాతినిధ్యం:పుల్కనగిరి 1 పాడువా: 1. పరసింగపురం: మొత్తం స్థానములు 2. అందు హరిజనులకు ప్రత్యేకింపబడినది. 1. ఓమార్‌కోట మొయిదల్‌పూర్ మొత్తం స్థానములు 2. కొండజాతులకు ప్రత్యేకింపబడినది 1. కోరాపుట్. మొత్తంస్థానములు 1 అదికొండజాతులకు ప్రత్యేకింపబడింది నందపూర్, 1. రాయఘడ మొత్తం స్థానములు 1. అది కొండజాతులకు ప్రత్యేకింపబడింది బిసంకటక్: మొత్తం స్థానములు 1. అది కొండజాతులకు ప్రత్యేకింపబడినది. గుణుపూర్: మొత్తంస్థానములు 1. అదికొండజాతులకు ప్రత్యేకింపబడింది.

## గంజాం జిల్లా

జె. ప్రసాద్ 1 అస్కా మొత్తం స్థానములు 2 అందు హరిజనులకు ప్రత్యేకింపబడింది 1, కల్లికోట 1 కుదలా 1 పురుషోత్తంపూర్ 1 ఛత్రిపురం 1 పట్టాపూర్ 1 బరంపురం మొత్తం స్థానములు 2 అందు హరిజనులకు ప్రత్యేకింప బడింది 1. పత్రాపూర్ 1 పర్లాకిమిడి మొత్తం స్థానములు 2, అందు హరిజనులకు ప్రత్యేకింపబడింది 1 ఉదయగిరి మోహన మొత్తం స్థానములు, 1 అది కొండజాతులకు ప్రత్యేకింపబడింది.

## పార్లమెంటు నియోజక వర్గాలు

కోరాపుట్ 1 రాయఘడాపూర్ బాలి 1 అది కొండజాతులకు ప్రత్యేకింపబడింది. ఘుంసూర్ 1 బరంపురం 1 (స్వ. వి.)

## ప్రహరాజు సన్యాసి రాజుగారి విమర్శ

గుణుపురం, జూన్ 17: భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రశాఖ సహాయ కార్యదర్శి ప్రహరాజు సన్యాసి రాజుగారు యిలా ప్రకటిస్తున్నారు: !

కోరాపుట్టిజిల్లాకు సంబంధించినంత వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల నియోజకవర్గాల ఏర్పాటు పూర్తి అయినది. సర్కారు ఆంధ్రుల నూచనలను మన్నించలేదు. ఈ జిల్లాలో రాయిఘడ డివిజన్ ఆంధ్ర ప్రాబల్యముగలది. ఈ డివిజనుకు కేటాయించబడిన స్థానములు షెడ్యూలు జాతులకు ప్రత్యేకించబడినవి. అరిద్రులు అల్పసంఖ్యాకులుగా నున్న ఇతర ప్రాంతములకు సాధారణ నియోజకవర్గములు ఏర్పాటైనవి. అదివాస్తులు జిల్లాఅంతటా కలరు. కాని రాయిఘడ డివిజన్‌లోనే ఉన్నారనుకొనుట చోద్యమే. సాధారణ నియోజకవర్గములు జిల్లాఅంతటా ఏర్పడియుండవలసినది. అసలు నియోజకవర్గముల కూడికలు ఇష్టారుసులలోనే ఏదో జరిగింది. ఈ మాత్రం దానికి ఆంధ్రమయమైన ప్రాంతమని రాయిఘడ డివిజన్‌లో ప్రభుత్వం అనవసరముగా కొంత ఖర్చుచేసి తెలుగులో ఓటరు జాబితాలుకూడ అచ్చువేసింది. ఈ స్థితిలో ఆంధ్రులపేర్లు ఓటరు జాబితాలలో తెలుగులో ఉన్నా, ఒరియాలో ఉన్నా, ఉర్దూలో ఉన్నా ఒకటే. ఇదంతా చూస్తే అల్పసంఖ్యాకులగు ఆంధ్రులకు ఒరిస్సాలో న్యాయం లభించేటట్లు లేదు.

విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణానికి, ఆంధ్ర ప్రాబల్యంగల రాయిఘడవంటి డివిజనులు అందులో చేర్చుకోడానికి, యీకైనా గట్టిగా ప్రయత్నం చేయాలి. లేకపోతే ఇప్పటికే ఇలా ఒరిస్సాలో మగ్గుతున్న మనకు ఇంకా ముప్పు.

## ఓటరుల విధి

మదరాసు, జూన్ 19: శ్రీ బి. గోపాలరెడ్డిగారు మొన్న లక్ష్మీపురం బహిరంగసభలో ఉపన్యశించుచు, 1957 లో జనసంఖ్యలో నూటికి 14 వంతుండిన ఓటరుల సంఖ్య 50 వరకు యిపుడు పెరిగిందనియు, అందుచే ఎన్నికలు జరిపించే కార్యం కష్టతరమయిందని చెప్పారు. ఓటరులు తమ బాధ్యత చక్కగా నిర్వర్తించాలి. అన్నిపార్టీలవారు ఓటరుల విధిని వారికి తెలియజేయుటలో కలసి పనిచేయాలి. పలుకుబడిగల ఓటర్లు తాము ఎన్నుకొన్న శాసనసభ్యులు తమ ఏజెంట్లుగా భావించి, అన్నిపనులు చేయాలని కోరరాదు. అధికారంలోనున్న పార్టీకిని, ప్రతిపక్షంగానున్న పార్టీకి మధ్యవర్తిగా నియోజకవర్గాలు ప్రవర్తించాలి. అని మంత్రిగారు సూచించారు. ఎ. సి. సంపత్తయ్యంగారు ఓటరుల విధులనుగూర్చి ఉపన్యశించారు.

## గౌ॥ శ్రీ బి. గోపాలరెడ్డిగారు

చెన్నపట్నం, జూన్ 19: ఆర్థిక మంత్రి శ్రీ బి.గోపాలరెడ్డిగారు నేడు ఉదకమండలం వెళ్లిరి. అక్కడ 29 తేదివరకు వుంటారు.

## పనివారి సమ్మె కేసు

మదరాసు, జూన్ 19: ఇండియను ఎక్స్‌ప్రెసు, స్వదేశమిత్రను, స్పెంసరు కంపెనీ పనివారి సంఘం తరపున హైకోర్టులో దాఖలుచేసిన కేసులు 2 వారాలవరకు న్యాయి॥ కృష్ణస్వామి నాయుడుగారు నేడు వాయిదా వేసి, ప్రతివాదులు కౌంటరు అఫిడవిటు దాఖలు చేయుటకు వ్యవధి యిచ్చేరు. కార్మికులకు యజమానులకుగల తగవు మధ్యవర్తి పరిష్కారానికి పంప ఉత్తరువు చేయుమొదటి అర్జీ 2 వారాలు వాయిదా పడింది. లాకౌటు ప్రకటించకుండా యజమానులకు ఉత్తరువు చేయమనికోరు ఇంటరు ఇంజంక్షను పిటిషను 26 తే.కి వాయిదా పడింది.

## కృష్ణానది నీటిమట్టం

విజయవాడవద్ద యీ 16 వ తేదీ ఉదయం 6 గం॥ లకు క్రిష్ణానది నీరు, ఆనకట్టకు పైగా 6. 4 అడుగులు ఉన్నది.

# ప. గోదావరిజిల్లా శెట్టిబలిజ రాజకీయ సభ

తణుకు, జూన్ 17: పశ్చిమ గోదావరి జిల్లా శెట్టి బలిజ సంఘ వాయకుల సమావేశం మొన్న మధ్యాహ్నం గాంధి మెమోరియల్ హరిజన ఇండస్ట్రియల్ కార్యాలయంలో, శెట్టిబలిజ పత్రికా సంపాదకులు పాలవెంకన్నగారి అధ్యక్షతన జరిగినది. గుబ్బల మీరయ్యగారు సభ సమావేశమును ప్రారంభిస్తూ, శెట్టిబలిజ సంఘీయులంతా ఐకమత్యంతో పనిచేయాలని అన్నారు. ప్రస్తుత రాజకీయాలను గురించి అధ్యక్షులు ప్రసంగించారు. రాబోవు ఎన్నికలను గురించి సమావేశంలో చర్చ జరిగింది.

శెట్టిబలిజ సంఘమునుండి జిల్లా కమిటీని యేర్పాటు చేయుటకున్నూ, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునివద్దకు రాయబారము పంపుటకున్నూ తీర్మానించు కొన్నారు. ఈసారి సమావేశమును యిచ్చట గాంధి మెమోరియల్ హరిజనఇండస్ట్రియల్ కార్యాలయంలో జరుపుటకు నిశ్చయించారు. సమావేశమునకు వచ్చినవారిని గూడూరి గంగన్న సోదరులు సత్కరించారు. (స్వ. వి.)

## నూజివీడు డివిజన్‌లో పర్మిట్ లేని లారీలు

నూజివీడు, జూన్ 18: ఈ సబ్ డివిజన్‌లో యీ 10వ తేదీన జరిపిన "ఆకస్మిక తనిఖీ" ఫలితంగా పర్మిట్ లేకుండా తిరిగే రెండు లారీలు, ఇన్సూరెన్స్ లేకుండా తిరిగే 149 మోటారుబండ్లు పట్టినవి. ఈ 151 బండ్లపైనా పోలీసులు కేసుపెట్టినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

## బస్సుతో ఢీకొన్న జట్కా

పేలం, జూన్ 19: గత ఆదివారం నాటి సాయంకాలం జిల్లా మేజిస్ట్రేటు కె. కృష్ణస్వామి అయ్యంగారు ఎక్కి వెళ్లుతున్న జట్కాబండి, బస్సు ఢీకొన్నాయి. మేజిస్ట్రేటుగారికి కొద్దిపాటి గాయాలు తగిలాయి. జట్కా బండిమాత్రంపాడైయింది అరెస్టుచేసిన డ్రైవరును జామీనుమీద విడుదలచేశారు.

## చీరాల కళాశాలకు 5వేల రూపాల విరాళం

చీరాల జూన్ 17. యీ నెల 14వ తారీఖున తన కుమారుని వివాహ సందర్భములో రొండా సుబ్బారెడ్డిగారు మంతెన వెంకటాజా. యం. ఎల్. ఎ. గారి కోర్కె ననుసరించి చీరాల శ్రీ పూటుకూరి రామయ్య శ్రేష్ఠి కాలేజినిధికి రు 5,000/-ల విరాళము వాగ్దానము చేసినట్లు తెలియవచ్చింది.

బందరులో ప్రజాపార్టీని స్థాపించేందుకు 24-6-51వ తేది సాయంకాలము 4 గంటలకు బుట్టయ్య పేటహాలులో బహిరంగసభ ఏర్పాటు చేయడమైనదని కాంగ్రెసు సంఘములు నుండి రాజీనామాల నిచ్చినవారు, ప్రజాపార్టీ పానుభూతి పరులు సభకు రావలెనని కన్వీనరు శ్రీమంగలపల్లి రాజేశ్వరరావుగారు తెలుపుచున్నారు.

## ఆంధ్ర విజ్ఞానయాత్ర ఖర్గపూర్‌లో సాహిత్య సభ

ఖర్గపూర్‌లో, జూన్ 18: ఆంధ్ర విజ్ఞాన యాత్రికులు టాటా నగర్ నుండి బయలుదేరి యీ నెల 5వ తేదీకి ఖర్గపూర్ వచ్చారు. వి. వి. రమణమూర్తిగారి అధ్యక్షతను 6 వేల మంది ప్రజలు యాత్రికులకు స్వాగతి మిచ్చారు. ప్రతి సాయంకాలము 6-30 గం కవితా గోష్ఠులు ఉపన్యాసములతో ఐదు రోజుల పాటు సభలు జరిగినవి.

ప్రతిరాత్రి 10 గం. నుండి భరతనాట్యములు, నాటకములు, గానకచ్చేరీలు ద్వారము వెంకటస్వామినాయుడుగారు ఫీజులు వాయిద్యము మొదలగునవి యేర్పాటు చేయబడినవి.

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు ఆంధ్ర వాఙ్మయాన్ని గురించి విపులముగా చెప్పారు. దివాకర్ల వెంకటావధానులుగారి శివరాం శ్రీమతి పూటుకూరి లక్ష్మీకాంతమ్మగారలు తిదితరులు ఆంధ్ర సంస్కృతి గురించి ఉపన్యసించారు. 9 వ తేదీ రాత్రి శ్రీ మల్లాది సూర్యనారాయణగారి నటక వర్గము హరిశ్చంద్ర నాటకము ప్రదర్శించారు. మురళీ కృష్ణగారి పాటకచ్చేరి ఉమరీలాల భారతనాట్య ప్రదర్శనాలుగూడా జరిగినవి. (స్వ. వి.)

## చోడవరం తాలూకాలో సోడాకరువు

చోడవరం, జూన్ 12: ఈ తాలూకాలో సుమారు రెండు నెలలనుండి బట్టలసోడాకరువువచ్చినది రజకులు బట్టలుతుకుట లేదు. బట్టలుమురికిపట్టినవారు సోడాయిస్తేనే రజకులు వుతుకుచున్నారు. ప్రజలు నానాయిబ్బంది పడుచున్నారు. స్వ. వి.

దివితాలూకా శ్రీకాకళం గ్రామంలో, యీ జూలైనుండి హైస్కూలు ప్రారంభించుటకు విద్యాశాఖ డైరెక్టరుగారు అనుమతి యిచ్చారని యీ పం॥ మునకు 1 నుండి 4 ఫారంవరకు విద్యగరపబడునని, చేరదలచుకొన్నవారు దరఖాస్తులు పెట్టుకోవచ్చునని పదరు హైస్కూలు కమిటీవారు తెలుపుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర హోటల్ వర్కర్సు ఫెడరేషన్ కార్యవర్గ సమావేశము జూన్ 26-వ తేదీ రాత్రి 8 గం. లకు విజయవాడసోషలిస్టు పార్టీ ఆఫీసులో జరుగును.

## విమాన ప్రమాదంలో 2 మరణము

రాజకోట, జూన్ 19: రెండు సీట్లుకల విమానమొకటి నేటిఉదయం అంతరిక్షంలో నిప్పంటుకొని జాంనగర్ సమీపంలో కూలింది. దానిలోవున్న యిద్దరూ మరణించారు. వారి కళేబరాలు బాగా కాలివున్నాయి; గుర్తుపట్టడానికి వీలులేకుండా వున్నాయి. ఈ విమానం భారతి వైమానిక దళంవారిది శిక్షణగర్జడానికి యిది బయలు దేరి వెళ్లింది. ప్రమాదవిశాత్తు నిప్పంటుకొని కూలిపోయింది.

# వెంకటగిరిలో ఘోరమైన అగ్నిప్రమాదం

## 50 ఇండ్లు పరశురామ ప్రీతి 1 లక్ష రూపాయలపైగా నష్టం

వెంకటగిరి, జూన్ 19 నేడిక్కడ సంభవించిన అగ్నిప్రమాదంలో, 50 ఇండ్లు భస్మీపటలమై పోయినవి. లక్ష రూపాయాలపైగా ఆస్తినష్టం వాటిల్లింది. నెల్లూరు,తిరుపతి పట్టణాలనుంచి అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలు చల్లార్చుటకు తోడ్పడినవి. నిరాశ్రయులకు, స్థానిక ఉద్యోగులు, ప్రజాసేవకులు సహాయపడుచున్నారు. స్వ. వి.

## రావులపాలెంలో 83 ఇండ్లు పరశురామప్రీతి

ఊబలంక, జూన్ 19: తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట తాలూకా రావులపాలెం గ్రామంలో యీ14వ తే సాయంకాలం సంభవించిన అగ్నిప్రమాదంలో 83 ఇండ్లు తగులబడిపోయినవి. సుమారు 25 వేల రూ నష్టం వాటిల్లింది. ఈఅగ్నిప్రమాదం, సాయంత్రం సరిగా 5 గం వేళ మాదిగపేటలోపుట్టి అచట 41 ఇండ్లను, అటుపైన మాల పేటకు పాకి అచట 31 యిండ్లను, మరోచోట 7 యిండ్లను దగ్ధంచేసింది. రాత్రి 7½ గం వరకు మంటలు రేగుతునే ఉన్నవి. మాదిగ మాల పేటలలో ప్రజలు కట్టుబట్టలతో మాత్రం బయట పడగలిగారు. నిరాశ్రయులైన వీరికి గ్రామస్థులు 8 రోజులపాటు భోజనాది సదుపాయాలు కల్పించారు. స్వ. వి.

## నర్సరావుపేట కాటన్ ప్రెస్‌లో అగ్నిప్రమాదం

### 30 లక్షల రూ. దూది బేళ్ల దగ్ధం

నర్సరావుపేట, జూన్ 17: ఇచట 'సంటూరు మర్చంటైల్ కాటన్ ప్రెస్ (ప్రతిని బేళ్లుగా తయారుచేసే ప్రెస్) లో గత అర్ధరాత్రి 2 గం. సమయమున అగ్నిప్రమాదం సంభవించుటచే, వాల్కాట్, క్యాలీ కంపెనీల తాలూకు, తదితరుల తాలూకు 8 లక్షల రూపాయలకల దూదిబేళ్లు పరశురామప్రీతి అయిపోయినవి. గుంటూరునుండి 3 అగ్నిమాపక యంత్రములు వచ్చినవి. స్థానిక పురపాలక సంఘ కమీషనరు, పోలీసువారు, వారి వారి సిబ్బందులతో రైల్వేవారిచ్చిన నీళ్లతో మంటలను ఆర్పివేశారు. స్వ. వి.

## నర్సరావుపేట రైలుస్టేషన్‌లో దొంగతనాలు

### ప్రయాణీకురాలి జడకుప్పెల అపహరణ

నర్సరావుపేట, జూన్ 17: ఈ పట్టణ రైలు స్టేషన్‌లో యీ 14వ తేదీ ఉదయం 10 గంటల ప్యాసెంజర్‌లో ధనికొండపోవుటకు వచ్చిన ఒక విధ్వ బ్రాహ్మణ యువతి జడకుప్పెలను ఎవరో అపహరించారు. ఆక్రితం రోజే, బల్లారినుండి హైద్రాబాద్ వెడుతున్న ఒక ప్రయాణీకుని తాలూకు రు60/-బంగలపర్సును దొంగిలించారు. ఇలాంటి దొంగతనాలు యీ స్టేషన్‌లో వారానికి ఒకటి రెండుసార్లు జరుగుతూనే ఉన్నవి. పోలీసులు తగు జాగ్రత్త తీసుకొంటున్నట్లు కన్పించడం లేదు. (స్వ. వి.)

# ఆజాద్ కాశ్మీర్ నాయకుల ఉన్మత్త ప్రసంగాలు

## యుద్ధంచేసే కాశ్మీరు సమస్యను పరిష్కరిస్తారట

లాహోరు, జూన్ 19. 40 లక్షల కాశ్మీరీలకు విముక్తి చేకూర్చడానికి పాకిస్థాన్ ప్రజలు ఆజాద్ కాశ్మీర్ ప్రజలు శాంతియుత సాధనాలకంటె అన్యమగు సాధనాలను అవలంబించక తప్పదని కాశ్మీర్ ముస్లిమ్ కాన్ఫరెన్సు జనవాక్య నిర్ధారణ సంఘ అధ్యక్షుడు చౌదరీ హమీదుల్లా నిన్న యిచ్చటఅన్నాడు.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ మాజీ అధ్యక్షుడు సర్దార్ మహమ్మద్ ఇబ్రహీంఖాను నిన్న పులంద్రీ (కాశ్మీరు) లో ఉపన్యసిస్తూ యిలా అన్నాడు: 'కాశ్మీరు సమస్య లేక్ సక్సెస్‌లో పరిష్కారంకాదనీ, యుద్ధభూమిలో మాత్రమే పరిష్కార మవుతుందని గత వాల్గు సంవత్సరముల ఆజాద్ కాశ్మీరు ఉద్యమం ఋజువు చేసింది. ఆజాద్ కాశ్మీరు ప్రజలు సంఘటించాలి. జమ్మూ కాశ్మీరు సంస్థానంలో చర్య గైకొనడానికి సన్నద్ధులు కావాలి. కాశ్మీరు సమస్య విషయమై యిటీవల పండిత నెహూగారు చేసిన ప్రసంగము భద్రతా సంఘానికి అవమానకరం మాత్రమే గాక జమ్మూ, కాశ్మీరు ప్రజలకు సవాలు కూడాను."

## 50 సార్లు శిక్షపడ్డ గజదొంగ అరెస్టు

కలకత్తా, జూన్ 19. 50 సార్లు శిక్షపడ్డ గజదొంగను కలకత్తా పోలీసులు నిన్న దొంగతనం నేరానికి అరెస్టుచేశారు. ఈతనికేడు షేక్ కాశిమఅలీ ఇన్నిసార్లు శిక్షపడ్డవాడు కలకత్తాలో మరెవ్వరూలేరు. గత 20 సంవత్సరాలలో ఈతనికి 50 సార్లు కారాగార శిక్ష విధించారు. 1925 సం॥లోనే అతడు మొదటిసారి శిక్షపడ్డాడు. ఆఖరుసారి ఆగిణ్ణి 1950 సం॥ జైలులో నెరసాలనుండి విడుదల చేశారు.

## రామకృష్ణమిషన్ అధిపతి

కలకత్తా, జూన్ 19: స్వామి శంకరానందజీ మహారాజ్ నేడు రామకృష్ణ మఠానికీ, మిషన్‌కీ అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. వీరి వయస్సు 70 సం॥ లు. 1947 నుంచీ మిషన్ ఉపాధ్యక్షులలో ఒకరుగా ఉంటున్నారు.

ఇంతవరకు అధ్యక్షులుగావున్న స్వామి విరజానంద కిందటినెలలో మరణించారు.

## ఒరిస్సాలో మాంగనీసుగనులు

న్యూఢిల్లీ, జూన్ 19: ఒరిస్సాలోని కొలాహండీజిల్లాలో మాంగనీసుగనులున్నట్లు భారతి భూగర్భపరిశోధనశాఖ పరిశోధనల వల్ల తెలుస్తున్నదని తెలియవచ్చినది.

# 'యుద్ధాలు చేయించేది రాజకీయ వేత్తలే'

## రోటరీ క్లబ్‌లో జనరల్ కె. ఎం. కరియప్పగారి అభిభాషణ

హైదరాబాదు, జూన్ 19: నేటి సాయంకాలం రోటరీ క్లబ్‌లో ఎల్. ఎన్. గుప్తాగారి అధ్యక్షతను జరిగిన సభలో భారత సైన్యాధిపతి జనరల్ కె. ఎం. కరియప్పగారు ప్రసంగిస్తూ, యుద్ధ పరికరాల విషయంలో భారతదేశం స్వయం సమృద్ధం కావాలనీ, మనదేశంలో వున్న అపేయ మానవ శక్తిని పూర్తి వుపయోగాన్ని పొందాలనీ అన్నారు.

సైన్యంలో పనిచేసే వారికి ఏదో తీవ్రమైన రక్తదాహం వుంటుందని ప్రజలు దురభిప్రాయ పడుతున్నారనీ, యుద్ధాలను సంధింప చేసేది కొటిల్యమెరిగిన రాజకీయ వేత్తలేకాని సైనికోద్యోగులు ఎంతమాత్రం కాదనీ అన్నారు. స్వదేశీయులను హింసించటం సైనికులకుకూడా ఎవగింపుగానే వుండగలదన్నారు. భారత దేశీయు లందరూ గాంధీజీ చూపిన మార్గాలను అనుసరించి ప్రపంచ పౌరులుగా భాసించగలరని ఆశింతుచున్నానన్నారు. మనదేశ వాసులందరూ, సైన్యంలోనైనా, ఏకభావంతో పనిచేయగలగటమనే జాతిలక్షణాన్ని అలవర్చుకోవాలన్నారు. మేజర్ జనరల్ ఎస్. ఎస్. బాటీమూగారి వందనాలతో సభ ముగిసింది.

## బొల్లారంలో సైనికులకు హితవులు

నేటి మధ్యాహ్నం బొల్లారంలో సైనికోద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ వారిని సక్రమంగా మాత్రమే సద్వినియోగపరచుకొనీ, దుబారా ఖర్చులు చేయవద్దనీ కరియప్పగారు సలహా యిచ్చారు. దర్పం, దుబారా వ్యయాలు సైన్యాధికారులు ఏవాడు విడినాడు తారో ఆ వాడు వారు పామూన్య పౌరులే కి మార్గదర్శకులై వారి ఆదర అభిమానాలకు పాత్రులు కావలసినవారన్నారు. సైనికాధికారులకు, పౌరశాఖాధికారులకు నడుమ పూర్తి సహకార సామరస్యభావాలు వుండాలనీ, దేశ ఆర్థిక పరిస్థితులకు అనుగుణ్యంగా యుద్ధావసరాలకు వినియోగించగల సైనిక సిబ్బంది బలాన్ని తగ్గించుకోవటం అవసరమైనప్పుడు, పనులు పోయిన సైనికులు వాపోవరాదనీ అన్నారు. ఏదేశంకూడా శాంతిసమయాల్లో సైతం యుద




సూపర్ ఇండియా

ఎరుపు రంగును గమనించుడు




బ్రైట్‌తో మీరు సరిగా వుంటారు

Brite

ఆరోగ్యమైన పండ్లికుంచె

ప్లాస్టిక్ డీలక్సు కంపెనియన్లలో గూడ దొరకును.

తయారుచేసినది:
బ్రైట్ బ్రదర్సు లిమిటెడ్,
బొంబాయి 7.

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
కార్ అండ్ కో లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మద్రాసు

LAS (B)




ఫోనిక్స్ పంఖాలు

(1951 MODEL) AC/DC

మీకు పరిపూర్ణ సంతృప్తి నిస్తున్నవి

చిత్తూరు మినహా మిగతా ఆంధ్ర జిల్లాలకు ముఖ్య డిస్ట్రిబ్యూటర్లు:—
మాక్ డోవెల్ & కంపెనీ లిమిటెడ్
పి. బి. నెం. 86, మద్రాసు.

ఘనసారచందిని

ఎరుపు, తెలుపు, పసిమి, తురుపుగల తీపి తనువువ్యాధులను ఖండించును. సీసా రు 2-4/- అనుపానమునకు చందిని అతరు సీసా రు. 1/- పోస్టేజి ప్రత్యేకం. పి. ఇ. ఎస్. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, వెల్లూరుజిల్లా


Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

# నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ప్రజావసరాలను తీరుస్తాం

## "పనులన్నీ ఒక్కసారి జరగాలంటే సాధ్యంగాదు"

### హిందూపురం పౌరుల విజ్ఞప్తికి, గోపాలరెడ్డిగారి సమాధానం

(స్వకీయ విలేఖరి)

హిందూపురం, జూన్ 18 "గత నాలుగైదేండ్లు అదాయాన్ని బట్టి చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుగానే ఉన్నట్లు కన్పించవచ్చు. అయితే అన్ని చోట్లా అందరి కోర్కెలు ఒక్కసారిగా తీర్చడం సాధ్యంగాదు. నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం పనులు జరగాలి. ప్రజలు తమకు కావలసిన పనులను ఏకరువుపెట్టి, ఏమీ నెరవేరలేదని నిరాశపడేబదులు యిదివరకు నెరవేరిన పనులను సమీక్ష చేసుకొని ముందు జరుగవలసిన పనులేవో తెలిపితే మంచిది. వాటికయ్యే వ్యయము అలోచించి, ఆ ధనాన్ని అర్జించే మార్గాలను తెలిపితే మరీ సంతసిస్తాను" అని మద్రాసు ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న ఉదయం స్థానిక ఉన్నత పాఠశాలలో యీ పురపాలక సంఘంవారు సమర్పించిన వినతి పత్రానికి సమాధానమిస్తూ చెప్పారు. ప్రస్తుతం పన్నులు ఎక్కువచేస్తే వాటిని ప్రజలు చెల్లించ లేకుండా ఉన్నారని, అందువల్ల, పన్ను చెల్లించే శక్తిని పెంపొందిస్తూ హెచ్చు పన్నులను వసూలు చేయుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ప్రభుత్వ గ్రాంటుతో నిమిత్తం లేకుండా ఏవైనా పనులు జరిగేటట్లుంటే తప్పక ఉత్తర్వులు చేస్తాను. అనిగూడ మంత్రిగారన్నారు.

గోపాలరెడ్డిగారు నిన్నటి ఉదయం బెంగళూరు నుండి కారులో యిచ్చటికి విచ్చేశారు. రమదారీ బంగళావద్ద కల్లూరి సుబ్బారావు (యం. యల్. ఏ) గారు, జిల్లా కలెక్టరు టి. జె. జాక్సు, సబ్‌కలెక్టరు యం. జి. బాలసుబ్రహ్మణ్యం, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ డి. విజయరంగం, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. ఆర్. సత్యం, స్వాగత మిచ్చారు.

గోపాలరెడ్డిగారు ఉన్నత పాఠశాల వద్ద పతాకమును ఎగురవేశారు. అనంతరం కల్లూరు సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగిన సభలో పురపాలక సంఘం తరపున కె. కె. రామలింగయ్యగారు వినతిపత్రమును సమర్పించి మంత్రిగారిని పుష్పమాలా లంకృతులుగా చేశారు. ముంచినీటి వసతికిని, మురుగునీటి కాలువల ప్రణాళికను రూ 1,15,600 ప్రభుత్వ సహాయమునకు కృతజ్ఞత తెలుపుతూ తాము కోరిన మిగతా మొత్తమును కూడా త్వరలో యిప్పించాలనియు, పేరెన్నికగన్న వ్యాపార కేంద్రమునగల హిందూపురంలో వృత్తి విద్యాసాంకేతిక పాఠశాలను యేర్పాటు చేయాలని, ఐ. యం. టి. సి. బారకాసులను మునిసిపాలిటీ కిప్పించాలని వినతిపత్రములో పురపాలక సంఘం వారు కోరారు. గోపాలరెడ్డిగారు సమయోచిత సమాధాన మొసంగారు. కమీషనర్ సైయద్ హుసేన్‌గారు వందనాలు సమర్పించారు.

## పట్టణ కాంగ్రెస్ విజ్ఞప్తి

పట్టణ కాంగ్రెస్ సంఘం తరపున అధ్యక్షులు కె. ఆర్. సత్యినారాయణగారు వినతిపత్రం సమర్పిస్తూ, హిందూపురంలో కనీసం ఒక సెకండ్ గ్రేడ్ కళాశాలనైనా నెలకొల్పాలని పారిశ్రామిక విద్యాబోధనకు పాలిటెక్నిక్ స్కూలును స్థాపించాలని, పట్టణంలో కాళపోకల సౌకర్యాల అభివృద్ధికి ధన సహాయ్య మొనరించాలని, నూరపుకుంట అనబడే, చిన్న చెరువును పూడ్చించి గృహవసతులు యేర్పాటు చేయాలని విద్యుచ్ఛక్తి యితోధికంగా సరఫరాచేసి, పరిశ్రమల అభివృద్ధికి అధికారోత్పత్తికి దోహదం చేయాలని, ప్రస్తుతం హైస్కూలువారి ఆధీనంలోఉన్న భవనాన్ని పురపాలక సంఘానికి ఇప్పించాలని ఉపాధ్యాయులకు స్థానిక సంస్థ వారిస్తున్న కరువు భత్యాన్ని పది రూ. లు పెంచాలని అర్థించారు.

మంత్రిగారు సమాధానమిస్తు దేశ ఆర్థిక పరిస్థితులను సమీక్షచేశారు. స్వతంత్రం రాకపూర్వము బ్రిటిషు ప్రభుత్వమువారి ఆయవ్యయ పట్టికను, స్వతంత్రంవచ్చిన తరువాతి కాంగ్రెసుప్రభుత్వ ఆయ వ్యయ పట్టికను చూచిన తెలియగలదన్నారు. పట్టణ కాంగ్రెసువారి కోర్కెల నన్నింటినీ తీర్చాలంటే కొన్నిలక్షలు-కోట్లు రూపాయలు ఖర్చుచేయాలి. లేకపోతే పట్టణకాంగ్రెసు అధ్యక్షుడే అంచనా వేయమనండి. ఇలా అన్నిచోట్ల అన్ని పట్టణాలవారూ కోరుతారు. అన్నింటినీ నిర్వర్తించాలంటే యిప్పుడు అసాధ్యమైనపని. అందుకే ఒక ప్రణాళికను తయారుచేసుకొని ఏది ముందో ఏది వెనకో నిర్ణయించుకొని కార్యక్రమాలను నిర్వహిస్తుంది ప్రభుత్వము. అసలు పూర్వ ప్రభుత్వాలు ఏదైన పనిచేయాలంటే ఆ పని నుండి లాభ మెంతవస్తుంది? లేక వడ్డీగిట్టుతుందా? అని లెక్కలువేసి లాభదాయకంగాకపోతే వదిలివేశేవారు. ఇప్పుడు అవసరకార్యాలకై లాభకారి కాకపోయినా, ప్రజాక్షేమదృష్ట్యా ద్రవ్యం మంజూరు చేస్తున్నాము. ఉదాహరణకు మీ పెన్నారుకుడువ్వతి ప్రాజెక్టే దేశంలో అనేకమార్పులు కలుగుతున్నవి.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వ కృషి

విద్యాశాలలు, కళాశాలలు హెచ్చు సంఖ్యలో స్థాపింపబడుతున్నవి. ఉన్నవాట్లలో ఎక్కువమంది విద్యార్థులకు అవకాశ మొసంగబడుతున్నది. ఉపాధ్యాయులు చాలామంది శిక్షితులుగా లేరనే సంగతి తెలుసుకోవాలి. అందుకే త్రోత్తగా ఉపాధ్యాయ శిక్షణశాలలను ప్రారంభిస్తున్నాము. రాయలసీమలో కర్నూలులో ఏర్పాటు చేయాలని తలిస్తే అచ్చట తగిన భవనములు దొరకనందున ఈ సంవత్సరం సాధ్యముకాకపోయింది. సాధ్యమైనంతవరకు ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది. అందుకై ఉత్తర సర్కారుల్లో ఈ సంవత్సరం కూడా కొన్ని కొత్త కళాశాలలను ప్రారంభిస్తున్నాము. ఇప్పుడు పనిచేస్తున్న ఉపాధ్యాయులలో మూడింట నొంతు వంతులు ట్రేయింపబడనివారే. కాన సుశిక్షితులైన ఉపాధ్యాయులు కావాలి. అందుకై విద్యావంతులు ఈ వృత్తిని బట్టడం మంచిది. అందరికీ హెచ్చు జీతాలు కావాలి. కరవు భత్యాలు హెచ్చు చేయాలంటే ధనం ఎక్కడనుంచి వస్తుంది. పోలీసుశాఖ వ్యయం హెచ్చు పెరిగింది. ఎప్పుడో ఎక్కడో ఒకచోట అశాంతికాని, దోపిడీకాని జరిగిందంటే తమ జాగ్రత్తలు తీసికోవాలి. అట్లనే వివిధ శాఖలపై వ్యయం ఎక్కువ చేస్తున్నాము. వెనుకపడిన జాతులవారికి, హరిజనులకు ఎక్కువ వసతులు, సౌకర్యాలు చేసినాము. ఈనాడు గమనిస్తే పెద్ద పెద్ద ఉద్యోగాల్లో దాదాపు వెయ్యిమంది వరకు హరిజనులున్నారు యువకులు, విద్యావంతులు దేశసేవ సంఘసేవ చేయడానికి ముందు రావాలి.

మద్య నిషేధమునకు పూర్వము రాష్ట్రాదాయం సుమారు 58 కోట్లు రూపాయలు వుండేది. అప్పుడు మద్యశాఖపై 40 లక్షలు ఖర్చు చేసేవాళ్లము. ఇప్పుడు మద్య నిషేధాన్ని అమలుజరిపి దాదాపు 17 కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయాము అదనంగా 40 లక్షలు ఖర్చు పెట్టి ఆశాఖను నడుపుతున్నాము. అయినా మన నేటి ఆదాయమును పరిశీలిస్తే అప్పటి ఆదాయాన్ని మించివచ్చినదని తెలుస్తున్నట్లు స్టాంపు డ్యూటీ మొదలైనవి ఎక్కువ చేయడం ఆదాయపు పన్నులో రాదగిన మనభాగాన్ని అధికం చేయించడంవల్ల నే.

మద్యనిషేధం పనికిరాదని కొంతమంది విద్యావంతులు అనవచ్చు. అయితే దానివల్ల లాభం పొందినవారు ఎక్కువగా అవిద్యావంతులు, స్త్రీలు. వారికి తెలుసు దానివల్ల ప్రయోజనం మేము ఎన్నుకోబడితే మద్యపాననిషేధాన్ని రద్దుచేస్తాము సేవారున్నారు. ప్రజలు వారినే పరిస్తారాక్షే అట్లని నేను భావించడంలేదు. ప్రజలు రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలవారు చెప్పే మాటలను విని, విచక్షణతో తమ ఓటు చేయాలి. కాంగ్రెసుపై తమకు అభిమాన మున్నదనీ కాంగ్రెసును మీరు ఎన్నికల్లో గెలిచేటట్లు చేస్తారని నే వాళ్లిస్తున్నాను" అని రెడ్డిగారు ప్రసంగించారు.

హైస్కూలు పూర్వ విద్యార్థుల తృతీయ వార్షికోత్సవ సందర్భమున యేర్పాటు చేయబడిన కళోత్సవ ప్రదర్శనాన్ని మంత్రిగారు ప్రారంభించారు సాయంత్ర పూర్వ విద్యార్థి సమ్మేళనంలో ఉపన్యసించారు.

# ఎన్నికల వాయిదాను మేము కోరడం లేదు

## కాంగ్రెస్ అధ్యక్షుని స్పష్టీకరణ

కాన్పూరు, జూన్ 18: తాను, కాంగ్రెస్ కార్యవర్గంలో కొంతమంది ఎన్నికలు వాయిదా పడేటట్లు ప్రయత్నాలు చేస్తున్నామని కొన్ని హిందీ పత్రికలు ప్రకటించిన వార్తలలో నిజం ఏమీ లేదని, కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తందాస్ టాండన్ నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

ఎన్నికలు ఎంతత్వరగా జరిగితే అంత మంచిదని నేను, జాతోటి కార్యవర్గ సభ్యులూ గూడా భావిస్తున్నాము. ఏమైనా ఈ సంవత్సరం డిశంబరులో ఎన్నికలు ప్రారంభమై తీరాలనే నా భావం అని ఆయన అన్నారు.

బాబూ టాండన్ నేటి ఉదయం లక్నో నుంచి ఇచ్చటకు వచ్చారు.

# రష్యాకు భారతీయ ప్రతినిధుల పయనం

న్యూఢిల్లీ, జూన్ 19: రష్యా సారస్వత కళాపరిషత్తు ఆహ్వానం మీద భారతదేశం నుంచి ఈ వేళ వైజ్ఞానికులూ, గ్రంథకర్తలూ, శిల్పులూ, పత్రికారచయితలూ అంతా 18 మంది మాస్కోకు బయలుదేరి వెళ్లారు. వీరు రష్యాలో నాల్గువారాలపాటు పర్యటనచేసి అక్కడి ప్రతిగతులన్నీ పరిశీలించి వస్తారు. రష్యాకు వెళ్తున్న ఈ 18 మంది అహూతులను రెండు వర్గాలకింద విడదీయవచ్చును. గ్రంథకర్తలు, పత్రికా రచయితలు, శిల్పులతో కూడిన వర్గానికి హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయగారు నాయకులు. వైజ్ఞానికులు, డాక్టర్లు, ఇంజనీర్లతో కూడిన వర్గానికి డా॥ ఎ. వి. బలిగాగారు నాయకులు.

ప్రభుత్వ సెక్రటేరియట్‌లో పనిచేస్తున్న ప్రొ॥ పి. సి. మహాలనోబిస్‌గారు లండన్ నుంచి త్వరలోనే బయలుదేరి ఈ బృందాన్ని మాస్కోలో కలుసుకుంటారు.

వైజ్ఞానిక పరిశోధనాశాఖ కార్యదర్శి డా॥ భట్నాగర్‌గారు రష్యాకు జూలైలో బయలుదేరుతారు. రష్యన్ రాయబార కార్యాలయం తరపున బలసనోక్, ఎస్. ఎన్. ఘుండెరికోక్ ప్రభృతులు న్యూఢిల్లీ విమానాశ్రయానికివచ్చి ఈ పదముగ్గుర్నీ సాగనంపారు.

మాస్కోకు బయలుదేరి వెళ్లినవారి పేర్లు ఇవి: హరీంద్రనాథ్; వల్లతోల్, వల్లతోల్ కుమారుడు సి. బాలచంద్రన్; కాకులాల్, ఎస్. ఎన్. ముజుందార్ జంగ్ బహదూర్ సింగ్ (పత్రికారచయితలు), మిస్ చంద్రలేఖా పరేఖ్ (శిల్పి), మిస్ సుష్మ జంగ్ బహదూర్ (విద్యార్థి) డా॥ చినాయ్; డా॥ ఎ. సి. ఉకీల్; ఛట్‌దంపతులు. తెలంగాణా గాంధ అనే పేరుతో కాసాక పద్యం వ్రాసితీసుకొని వెళ్తున్నానని, దానినిమాస్కోలో రష్యన్లకు చదివి వినిపిస్తానని, ఇదిగాక ఆగస్టులో బెర్లిన్‌లో జరిగే అంతర్జాతీయ యువజన సమావేశంలో చదవడానికి విడిగా యింకోపద్యం రచిస్తున్నానని ఛటోపాధ్యాయగారు అన్నారు.

# నిజాం సరిహద్దున ప్రశాంత పరిస్థితి

నూజీడు, జూన్ 18: స్థానిక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు యస్. సత్యనారాయణ రెడ్డిగారిని నిన్న మా విలేఖరి సందర్శించి కమ్యూనిస్టు చర్యలను గురించి అడుగగా, నిజాం సరిహద్దు యావత్తూ ప్రశాంతముగా ఉన్నదనీ సరిహద్దు దళములో ఉన్నారనుకొనే 88 మంది స్థానిక కమ్యూనిస్టులలో మిగిలిన రేగురు మాత్రమేనని వారిని గూడా పట్టుకొనుటకు తమ డివిజన్ పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారనీ చెప్పారు. ప్రజలు పోలీసులతో హృదయపూర్వకంగా సహకరిస్తున్నారని అన్నారు.

# డా॥ రామమనోహర లోహియా అరెస్టు

## మైసూరు హైకోర్టులో దావా

బెంగుళూరు, జూన్ 18: మైసూరు రాష్ట్రములో కొగోడుగ్రామములోని రైతులకు అచటి భూస్వాములకు కలిగిన వివాదముల సందర్భములో రైతుల తరపున నాయకత్వం వహించి సోషలిస్టు పార్టీ నాయకులగు రామమనోహరలోహియాగారు రైతులచే సత్యాగ్రహం చేయించుచున్నందుకై సాగరు వద్ద గురువారంనాడు అరెస్టుచేయబడిరి. విచారణ జరుపకుండా వారిని నిర్బంధములో నుంచకూడదని హేబియస్ కార్పస్ పిటీషను మైసూరు హైకోర్టులో వారి తరపున మరొకరు దాఖలుచేసిరి. వారిని అరెస్టు చేయుటకుగల కారణములు వారికి ముందుగా తెలియజేయబడలేదు. ఈ పిటీషనను వారు వారంనాటికి వాయిదా వేయబడెను.

లోహియాగారు గవర్నమెంటు అతిథి భవనంలో నిర్బంధితులుగా ఉంచబడిరి. కాని మామూలు జెయిలులో నే తన్ను ఉంచవలెనని లోహియాగారు పోలీసు ఇనస్పెక్టరు జనరలుకు వ్రాసిరి. రాపూనంద మిశ్రాగారు మైసూరు ముఖ్యమంత్రి కే. సి. రెడ్డిగారిని కలిసికొని రేపు మాట్లాడెదరు. కొగోడుగ్రామ వివాదమును సౌమ్యంగా పరిష్కరించవలెనని చెప్పదలంచి యున్నారు.

# అస్సాంలో వరదలు

గౌహతీ, జూన్ 18: అస్సాం రాష్ట్రంలోని యీశాన్యసరిహద్దు ప్రాంతంలో లోహీట్‌కు డిబాంగుకు మధ్య సుమారు వేయి చదరపుమైళ్లకు మించిన ప్రాంతమునీటిలో మునిగి వరదలపాలై యున్నది. ఒక వార్త రోజులుగా ఇక్కడ కుంభపోతగా వర్షం కురియుచుండుటవల్ల యీ వరదలు సంభవించినవి.

లోహితనది గంటకు 12 మైళ్ల వేగంతో ప్రవహిస్తోంది. సాదిహా బజారులో 200 అడుగుల ప్రదేశం కోతకోసింది. ప్రయివేటు భవనాలు, గవర్నమెంటు భవనాలు విరిగి పడిపోయినవి. లోహితనది మూలంగా 12 గ్రామాలు రోడ్డు పొడుగునను మునిగిపోయినవి. డిబాంగునది కొంతసేపు తూర్పుగా తిరిగి వెల్లువలై కొనికొని వస్తోంది. విమానస్థానికదళాల తాలూకు విమానాలనుండి రబ్బరుపడవలు క్రిందకు పడవేయబడుచున్నవి. ఆహారపదార్థములు కూడా బంగీలుగా క్రింద పడవేయబడుచున్నవి. గ్రామస్థుల తాలూకు యావదాస్తి వరదలలో నష్టమైంది. వేలకొలది యకరాల వరిపైరున్నూ జనపనారపొలాలు నీట మునిగియున్నవి. కంగ్లా అనే నది, పోమేశ్వరి అనేనదీ మూసాంగు పరగణాలలో పొంగి ప్రవహిస్తున్నాయి: కాశీ కొండలలో నిరంతర వర్షం యింకా కురుస్తూనే ఉంది. కరింగంజ్ ప్రాంతంలో కుషియారా నదిన్నీ లాంగాయి నదిన్నీ పొంగినవి. ఇక్కడ బియ్యంధర చాలా హెచ్చుగాఉంది. ఒక రైల్వేమణుగు తూకంగల బియ్యంబస్తా 1 కి రూ. 50 లు అమ్ముతోంది.

జయంధాల్ ప్రాంతంలో 11 గ్రామాలలో 2 వేల మంది రైతులు నిరాధారులైనారు.

బ్రహ్మపుత్రానదీ ప్రవాహము గత 24 గంటలలో 16 అంగుళములు పైకి పొంగినది.

# అమెరికాలో జాతివివక్షణ

## సుప్రసిద్ధ నీగ్రో గాయకి పాటకచ్చేరి రద్దు

అట్లాంటా (జార్జియా), జూన్ 18: సుప్రసిద్ధ నీగ్రో గాయకి జోసెఫైన్ లేకర్ ఉండడానికి అట్లాంటాలోని మూడు ప్రముఖ హోటల్సు నిరాకరించిన కారణంచేత, ఇక్కడ ఏర్పాటు అయిన తన పాటకచ్చేరిని ఆమె రద్దుచేసుకున్నది.

జార్జియా రాష్ట్రంలో అమలులోఉన్న జాతివివక్షణ చట్టాలరీత్యా నీగ్రోలకు ఆశ్రయమిచ్చే హోటల్సు అనుమతులు రద్దుచేయబడుతుంది.

# సాంఘిక ఆర్థిక పరిస్థితుల విచారణ

చెన్నపట్నం, జూన్ 18: తుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతములో మూడు ప్రత్యేక గ్రామాల ఆర్థిక సాంఘిక పరిస్థితులను తెలిసికొనుటకు ప్రాథమిక విచారణ సాగింపప్రభుత్వము శాంక్షను చేసియున్నది. ప్రాజెక్టు నిర్మాణము పూర్తిఅయిన మీదట యీ గ్రామాలలో మరొకమారు విచారణ సాగింపబడును. ఈ విచారణల మూలమున ఆ ప్రాంతము ఆర్థిక సాంఘిక పరిస్థితులు తెలియగలవని ఎంచబడుచున్నది.

# చెన్నరాజధానిలో ఆరోగ్యం

చెన్నపట్నం జూన్ 20· జూన్ 2 వ తేదీతో అంతమైనవారంలో చెన్నరాజధాని యందు కలరావ్యాధి వెనుకటి వారంలో కంటే తగ్గింది. చెంగల్పట్టు మధురి, చిత్తూరు కోయంబత్తూరు, జిల్లాలలో హెచ్చింది. శ్రీ కాకుళంలో కలరావ్యాధి ఉధృతం ఒకే మాదిరిగ నున్నది. నెల్లూరు, కర్నూలు కడప జిల్లాలలో వ్యాధితగ్గింది. పోట్లకొండా రాష్ట్రం మొత్తంమీద తగ్గింది. గుడివాడ, మచిలీపట్నం మునిసిపాలిటీలలో 10 కేసుల కంటే ఎక్కువనుండెను.

# క్రీడా రంగం

## విల్లింగ్డన్ కప్ హాకీ

మద్రాసు, జూన్ 20: గత సాయంకాలం స్టేడియమ్‌లో జరిగిన విల్లింగ్డన్ కప్ హాకీ టూర్నమెంటు ఆటలో ఛేపాక్ వాండరర్సు జట్టు 4-0 స్కోరుతో నుంగంబాక్కమ్ యంగ్ స్టర్సు జట్టును ఓడించారు.

## పంజాబ్ హాట్‌వెదర్ హాకీ టూర్నమెంటు

సిమ్లా, జూన్ 19. పంజాబ్ హాట్‌వెదర్ హాకీ టూర్నమెంటులో నేటి సాయంకాలం జరిగిన ఆటలో మద్రాసు హాకీ సంఘంజట్టు 4-0 స్కోరుతో ఢిల్లీ బై. ఎమ్. సి. ఎ. జట్టును ఓడించి, సెమిఫైనల్‌లో ప్రవేశించారు.

## వెస్టర్న్ ఇండియా బాడ్మింటన్

బొంబాయి, జూన్ 20: గత సాయంకాలం జరిగిన వెస్టర్న్ ఇండియా బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్పు మెన్సు డబుల్స్ ఫైనల్ పోటీలో బెంగాల్ జట్టు సుహా, జి హెమ్మాడీలు 15-3, 19-9 స్కోరుతో బొంబాయిజట్టు బాలఉల్లాల్, డి. జి. మర్వేలను ఓడించారు.

వుమన్స్ డబుల్స్ ఫైనల్‌లో ఎస్. జేవధర్, శ్రీమతి ఎస్. జి. పట్వర్ధన్‌లు 15-10, 13-18, 15-4 స్కోరుతో ఎన్.సి. లూయీ, శ్రీమతి ఎమ్. లోట్వాలాలను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో చరంజీత్ లాల్, శ్రీమతి ఎస్. జేవధర్‌లు 15-11, 15-5 స్కోరుతో జి. పి. పళ్కే, శ్రీమతి దీక్షిత్‌లను ఓడించారు.

జూనియర్ సింగిల్స్ ఫైనల్‌లో సి. వై. సత్యకా 15-9, 15-4 స్కోరుతో ఎన్. ఎమ్. పటేల్‌ను ఓడించారు,

## ఇండియాజట్టు ఎన్నిక

బొంబాయి, జూన్ 18: థామస్ కప్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్పు మొదట రౌండులో ఇండియా, తాయిలాండుల పోటీ బొంబాయిలో జూన్ 30, జూలై 1 తేదులలో జరుగుతుంది. ఈపోటీలో ఇండియా తరపున పాల్గొనే జట్టుపేర్లను ఇండియా బాడ్మింటన్ సంఘ సెలక్షన్ కమిటీ నేటి రాత్రి ప్రకటించినది.

ఇండియాజట్టు: దామోదర్ మోహన్ (కాప్టన్) హెచ్. ఫెర్రేరా టి. ఎస్. సేథ్ గజవన్ హెమ్మాడీ మనోజ్ సుహా అమృతలాల్ దివార్.

# రేడియో

## జూన్ 22 శుక్రవారం

### విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె. 8-0 నుండి 8-15 వరకు ఆంగ్లమున వా॥

మ॥ 1 మద్రాసు (బి) వరె. 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 నుండి 2 వరకు తెలుగున వా॥ 4 నుండి 4-30 వరకు చిత్రవాణి (రే).

సా॥ 5 30 సిస్టర్స్ మీరాదాసు-నాగస్వరం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానికప్రకటనలు. వాతావరణము 6 20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 6-30 గ్రామస్థుల కార్యక్రమము మద్రాసు (బి) వరె 7 తెలుగున వా॥ 7-15 గ్రామముల కార్యక్రమము మద్రాసు (బి) వరె 7-30 సంగీతకచేరి. 7-45 ఖద్దరపరిశ్రమలు- కార్మికుని విద్యాశిక్షణ ప్రసంగము-వి రాధాకృష్ణమూర్తి 8 చిత్రనారాయణ హరికథాకాలక్షేపము-వి వి రమణయ్య భాగవతార్ 9 ఆంగ్లమున వా॥ 9-15 నుండి 9-30 వరకు చిత్రవాణి (రే).

### మద్రాసు (ఎ)

ఉ॥ 7.0 స్వాగతము 7.15 తమిళమున వా॥ 7.30 శకుంతలా శ్రీనివాసన్ 8 నుండి 8-15వరకు ఆంగ్లమున వా॥

మ॥ 12-30 టి. ఆర్ రత్నమహిమారి. 1 మహిళామండలి (తమిళమున) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 పిళ్ళమంగీతము (రే) 2 తమిళమున వా॥ 2-10 హిందీపాఠము (తమిళమున). 2-30 నుండి 2-45 వరకు గాత్రమంజరి (రే) 4 మద్రాసు (బి) వరె. 4 30 నుండి 5 వరకు పాశ్చాత్యసంగీతము (రే).

సా॥5-30 ఎఆర్. నరోజిని 6 ఆంగ్లమునవా॥ 6-10 స్థానికప్రకటనలు. వాతావరణము (ఆంగ్లమున). 6-20 ఎన్. కృష్ణమూర్తి 7 ముఖపీఠ-నిలయవిద్వాంసుడు 7-15 తమిళమున వా॥ 7-30 రాజము 8 (రే) 7.45 జంత్రసమ్మేళనము 8 గీతమంజరి (రే) 8-15 రామ్నాడ్ వి. కృష్ణన్ 9 ఆంగ్లమున వా॥ 9 15 ఏనుగ ఆంగ్లమున ప్రసంగము 9-30 నుండి 10-30 వరకుమద్రాసు (బి) వరె.

### మద్రాసు (బి)

ఉ॥ తెలుగున వా॥ 7-15 ఉదయగానము (రే) 7-30 నుండి 8.15 వరకు మద్రాసు (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12 30 మద్రాసు (బి) వరె. 1 గీతమాలిక (రే) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 పిళ్ళమంగీతము(రే). 1-50 తెలుగున వా॥ 2 వయోలిన్-విలయవిద్వాంసుడు. 2-10 హిందీపాఠము. 2-30 నుండి 2-45 వరకు మద్రాసు (ఎ) వరె 4 మద్రాసు బాలకృష్ణయ్యర్-వయోలిన్ 4-30 నుండి 5 వరకుమద్రాసు(ఎ) వరె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6-20 సాయం సంగీతము (రే). 6-30 గ్రామస్థుల కార్యక్రమము జానపదగేయ రీతులు-వంటకాపు జనులపాటలు-ప్రసంగము- అనిపెట్టి సుబ్బారావు. తక్కువేదినవకు-ఏజన్. విశేషారేమిటి? ప్రకటనలు. దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థులకార్యక్రమము పాపారాయుడు-నాటక రచన-ప్రయోగ కోదండరామశాస్త్రి 7-30 ప్రసంగము-7 45 మద్రాసు (ఎ) వరె. 9-30 గ్రోలకోరినపాటలు (రే) 10నుండి 10 30 వరకు మనంకృష్ణయ్యర్ వదాలు

### హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 నేటికార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-20 నోరి నాగభూషణం-వయోలిన్ 8 ఆంగ్లమున వా॥ 8-15 పీలాబాయి పోర్‌దార్ 8-35 హామీద్ ఉద్దీన్ అహ్మద్ 8.45 పీలాబాయి పోర్‌దార్ 9 నుండి 9-15 వరకు ఉర్దూలో వా॥

మ॥ 12-30 పిర్మహమ్మే (రే) 12-50 మహారాష్ట్రి మున వా॥ 1 ఉమ్రియా (రే) 1-10 ఖిలాపే (రే)1-30 ఆంగ్లమున వా॥ 1-40 నాగస్వరం (రే) 1-50 నుండి 2 వరకు తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానికప్రకటనలు 6-20 యు కృష్ణమూర్తి 6 45 గ్రామఫోను 7 తెలుగున వా॥ 7-15 గ్రామఫోను 7.45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 ప్రసంగ రాజకీయాల సమీక్ష- సి ఎస్ నాయుడు 8-30 భారతదేశ సంగీతము 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 నుండి 10-15 వరకు పోరి నాగభూషణం-వయోలిన్.

# ఏడాదికి 50 వేల విమానాలు

## 1953 నాటికి అమెరికా నిర్మిస్తుందట

వాషింగ్టన్, జూన్ 18: 1953 నాటికి అమెరికా ఏడాదికి 50 వేల విమానాలను తయారుచేయగలదని అమెరికన్ రక్షణకార్యక్రమ నిర్వాహకుడు చార్లెస్ విల్సన్ నిన్న ఇక్కడిబక టెలివిజన్ కార్యక్రమంలో చెల్లడించారు.

"అమెరికా రక్షణపన్నాహ కార్యక్రమం సంతృప్తికరంగా సాగుతున్నది. సోవియెట్ యూనియన్‌తో యుద్ధంవస్తే ఇప్పుడు అమెరికా తనపనచూపించగలదు." అని ఆయన అన్నారు.

# బట్టలధరలలో మార్పు

## ఈవారంలో ప్రభుత్వప్రకటన జరగవచ్చు

(ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, జూను 19: నూలుబట్టలకు కొత్తధరలు నిర్ణయిస్తూ ప్రభుత్వం యీ వారంలో ఒకప్రకటన చేస్తుందని నేడిక్కడ తెలుస్తున్నది. అయితే ముదుక, మధ్యరకం బట్టలధరలలో మార్పుఉండదని అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు.

అమెరికా పత్తిధరలుతగ్గిన కారణంచేత, పైకరకాల బట్టలధరలు దాదాపు నూటికి ఒకటి, ఒకటింపాతిక వంతులవరకు తగ్గవచ్చును. అదేవిధంగా ఈజిప్టుపత్తిధరలు కూడా తగ్గినకారణంగా సూపర్ ఫైన్ రకాల బట్టలధరలు నూటికి 11 నుండి 14½ వంతుల వరకు తగ్గవచ్చును.

ఈ ధరలతగ్గింపువల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరేది లేనిదితెలియదు.

### ఇనుము, ఉక్కుధరలు

ఈ వారాంతంలో ఇనుము, ఉక్కుధరలు మార్పుచేస్తూ కూడా ఒకప్రకటన జరగవచ్చునని తెలుస్తున్నది. ఈ విషయంలో పన్నుల సంఘం ప్రభుత్వానికి చేసిన సూచనలఫలితంగా పెద్ద మార్పురావచ్చునని గోపరిస్తున్నది.


నోటీసు

ఇందుమూలముగా తెల